జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?

మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 7 సంచిక 04 | హైదరాబాద్, మార్చి 22 బుధవారం 2023 | 8 పేజీలు | వెల : 5.00




# అప్పుడు స్వప్నలోకం..

# ఇప్పుడు శ్మశాన నిశ్శబ్దం..

## అయోమయంలో వేలమంది భవిష్యత్తు...



హైదరాబాద్: నిత్యం వేలాదిమంది ఉద్యోగులు, వ్యాపారులతో కళకళలాడే స్వప్నలోక్ కాంప్లెక్స్ ఇప్పుడు కళ తప్పి వెలవెలబోతోంది. అగ్నిప్రమాదం ఆరుగురిని బలి గొన్న తర్వాత భవనానికి తాళాలు పడ్డాయి. ఇప్పుడు చిరుద్యోగులు, చిరు వ్యాపారులు, చిన్న కంపెనీల పరిస్థితి అయోమయం గందరగోళంగా మారింది. ఎవరో జ్వాలను రగిలించారు. వేరెవరో దానికి బలి అయినారు అన్నట్టు అగ్ని ప్రమాదం ఉద్యోగులు, వ్యాపారుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చేసింది. రెండు ఫ్లోర్లలో ప్రమాదం జరిగితే టోటల్ బిల్డింగ్‌కి మూతేసి వెళ్లిపోతే మిగతా వాళ్ల బతుకేం గాను మూతబడి వారం దాటిపోయింది.. ఇప్పటికీ ఎటూ తేలకపోవడంతో అక్కడ షాపుల్లో పనిచేసే వేలాది మందికి దిక్కుతోచని పరిస్థితి ఎదురైంది. రోజూ రావడం, స్వప్నలోక్ బిల్డింగ్ వంక చూసి దీర్ఘంగా నిట్టూర్చడం ఏం చేయాలిరా దేవుడా అనుకుంటూ వాపోవడం ఇదీ ఆ కాంప్లెక్స్ మీద ఆధార పడి బతుకుతున్న వాళ్ల నడుస్తున్న చిత్రం గాయపడిన గతం తాలూకూ వర్తమాన విషాదం ఇదీ. ఇప్పుడు జేఎన్‌టీయూ రిపోర్ట్ మీదే తమ బతుకులు ఆధార పడ్డాయని వాపోతున్నారు. స్వప్నలోక్ తిరిగి ఓపెన్ అయ్యేలా ప్రభుత్వం త్వరగా చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు. చూస్తుండగానే వారం రోజులు దాటిపోయాయి. స్వప్నలోక్ తలుపులు మూసినవి మూసినట్టే ఉన్నాయి. ఇలాగే కాలం వెళ్లదీస్తుంటే ఈ కాంప్లెక్స్‌నే నమ్ముకుని దీన్నే జీవనాధారం అనుకున్న మా బతుకులు ఏంగాను అని వాపోతున్నారు వేలాదిమంది స్వప్నలోక్ బాధితులు. పాపం ఎవరిదైతేనేం దాని ఫలితం మాత్రం వీళ్లది. ప్రమాదం జరిగిన ఫ్లోర్‌లోనే ఉన్న మరి కొన్ని చిన్నచిన్న కంపెనీల పరిస్థితి మరీ అగమ్యగోచరం. కంప్యూటర్లు, డాక్యుమెంట్లు కాలి బూడిదైపోయాయి. ప్రమాదం జరగని మిగతా ఫ్లోర్లలో కంపెనీలకు కూడా తాళాలు పడిపోవడంతో వాళ్ల గోడు వినేవాళ్లు లేనే లేరక్కడ. ప్రభుత్వం ఎప్పుడు పర్మిషన్ ఇస్తుందా, స్వప్నలోక్ తలుపులు ఎప్పుడు తెరుచుకుంటాయా అని ఉద్యోగులు ఆశగా ఎదురు చూస్తున్నారు. వందేళ్ల పాటు భేషుగ్గా బతకాల్సిన బిల్డింగ్ ఇది. వేలాది కుటుంబాలను అంతకంటే భేషుగ్గా బతికించాల్సిన స్వప్నలోకం అది. కానీ దీని తలుపులు ఎప్పుడు తెరుచుకుంటాయి? తమ కొలువులకు తలుపులు తిరిగి ఎప్పుడు తీస్తారు? ఇదే వేలాది ఉద్యోగులను ఇప్పుడు నిత్యం వేధిస్తున్న ప్రశ్న.

## తెలంగాణలో నిత్య వసంతం..

### ఉగాది శుభాకాంక్షలు తెలిపిన కేసీఆర్



హైదరాబాద్ : రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి కేసీఆర్ శోభకృత్ నామ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. వ్యవసాయ సంవత్సరంగా పరిగణించే ఈ ఉగాది రైతులకు, ప్రజలకు అన్ని రంగాల్లో శుభాలను చేకూర్చాలి అని సీఎం ఆకాంక్షించారు. తాగు, సాగునీరు, పచ్చని పంటలతో తెలంగాణలో నిత్య వసంతం నెలకొంది అని తెలిపారు. వ్యవసాయ రంగ అభివృద్ధితో అనుబంధ రంగాలు, వృత్తులు బలపడి రాష్ట్రంలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టమైంది. తెలంగాణ ప్రగతి దేశానికే ఆదర్శంగా నిలిచింది. శోభకృత్ నామ సంవత్సరంలో తెలంగాణతో పాటు దేశం మరింత అభివృద్ధి సాధించాలి అని కేసీఆర్ ఆకాంక్షించారు.

# హైటెన్షన్ మధ్య ముగిసిన ఈడీ విచారణ..

## ఆఫీసు నుంచి బయటికి వచ్చిన కవిత



ఢిల్లీ లిక్కర్ స్కామ్, మనీ లాండరింగ్ కోణంలో ఆరోపణలను ఎదర్కొంటున్న ఎమ్మెల్సీ కవితను ఈడీ విచారణ జరుపుగోతంది. కాగా, ఇప్పటికే రెండు దఫాలుగా ఈడీ విచారణకు హాజరు కాగా.. ఇవ్వాల మూడోసారి విచారణకు హాజరయ్యారు. ఉదయం నుంచి సాగిన విచారణ రాత్రికి కానీ ముగిసింది. ఉదయం ఢిల్లీలోని ఈడీ ఆఫీసుకు హాజరైన కవిత.. 10 గంటలకు పైగా అక్కడే ఉన్నారు. ఆమెను పలు అంశాలపై అధికారులు ప్రశ్నించినట్టు తెలుస్తోంది. కాగా, విచారణ మధ్యలో ఈడీ అధికారులు కవిత న్యాయబృందాన్ని పిలిపించారు. ఈ క్రమంలో న్యాయవాది సోమ భరత్ హుటాహుటిన ఈడీ ఈఫీసు లోపలికి వెళ్లారు. కవిత న్యాయవాది సోమ భరత్ హుటాహుటీన ఈడీ ఆఫీసుకు చేరుకున్నారు. వారు కోరిన సమాచారానికి సంబంధించిన కీలక డాక్యుమెంట్లను అధికారులకు అందజేసినట్టు సమాచారం. ఈ సందర్భంగా సోమ భరత్ వెంట బీఆర్ఎస్ నేత దేవీప్రసాద్ కూడా ఉన్నారు. కవిత విచారణ నేపథ్యంలో ఢిల్లీలోని ఈడీ కార్యాలయం వద్ద 144 సెక్షన్ విధించారు. ఈడీ ఆఫీసులోని 3వ ఫ్లోర్లో కవిత విచారణ కొనసాగుతోంది. రాత్రి 9.40 నిమిషాల తర్వాత ఎమ్మెల్సీ కవిత ఈడీ ఆఫీసు నుంచి బయటకు వచ్చెచారు. కవిత అందించిన ఫోన్?లలో డేటాను ఈడీ అధికారులు విశ్లేషణ చేస్తున్నట్టు సమాచారం.

పాఠకులకు, ప్రకటనకర్తలకు,

శ్రీ శోభాకృత్ నామ సంవత్సర

**ఉగాది శుభాకాంక్షలు**

నేడు ఉగాది సందర్భంగా మా కార్యాలయమునకు శెలవు. కావున రేపు సంచిక వెలువడదు. పున:దర్శనం శుక్రవారం.

- ఎడిటర్

## ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో నిఖత్ పంచ్ పవర్..

### క్వార్టర్స్‌లోకి తెలంగాణ అమ్మాయి



హైదరాబాద్: మహిళల ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత స్టార్ బాక్సర్, తెలంగాణ అమ్మాయి నిఖత్ జరీన్ దూసుకెళ్తోంది. రింగ్‌లో మెరుపులా కదులుతూ బలమైన పంచ్‌లతో ప్రత్యర్థులపై విరుచుకుపడుతున్నది. 50 కేజీల విభాగంలో తలపడుతున్న నిఖత్.. ఆదివారం 5-0 తేడాతో ఆఫ్రికా ఛాంపియన్ బోలమ్ రుమేసా (అల్జీరియా)ను చిత్తుచేసి ప్రీక్వార్టర్స్‌లో అడుగుపెట్టింది. ఇవాళ ప్రీక్వార్టర్స్‌లో భాగంగా మెక్సికో బాక్సర్ పాట్రీషియా అల్వారెజ్‌ను కూడా 5-0 తేడాతో నిఖత్ చిత్తుచేసింది. పాట్రీషియా అల్వారెజ్‌పై ముష్టిఘాతాలు కురిపించిన నిఖత్ ఏకపక్షంగా విజయం అందుకుంది.

## బండి సంజయ్‌కి సిట్ నోటీసులు..

### లీకేజీపై ఆధారాలు కోరిన అధికారులు



హైదరాబాద్:టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీ వ్యవహారాన్ని తెలంగాణ ప్రభుత్వం సీరియస్?గా తీసుకుంది. దీనిపై సిట్ (స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్) బృందాన్ని ఏర్పాటు చేసి దర్యాప్తును వేగవంతం చేసింది. అయితే.. ఈ కేసును సవాల్‌గా తీసుకున్న సిట్ అధికారులు ఇప్పటికే 19 మంది నిందితులను అరెస్టు చేశారు. వారి నుంచి పలు దఫాలుగా వాంగ్మూలం రికార్డు చేశారు.ఇక.. ఈ విషయమ్మీద పలు పార్టీల నేతలు విమర్శలు, ఆరోపణలు చేస్తున్నాయి. ముఖ్యంగా బీజేపీ నేత బండి సంజయ్ మంత్రి కేటీఆర్‌ను టార్గెట్ చేసి తీవ్ర ఆరోపణలు చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ నేత రేవంత్ రెడ్డి కూడా అదే విధమైన ఆరోపణలు చేశారు.




మాస్టర్ కీ టీవీ ఛానల్

మీడియాలో స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి ఆహ్వానం

మీ వార్తకు మీరే యజమాని..!

ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలలో ఉన్న టీవీ ఛానెల్స్ అన్నీ.. మూడు పొలిటికల్ పార్టీలుగా విడిపోయి వారు ఆయా పార్టీలకు అనుకూలమైన వార్తలను ప్రసారం చేస్తూ ప్రజల సమస్యలను పట్టించుకోవటం లేదు.

ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్కరి మనోభావాలను, సమస్యలను ప్రతీ రోజు మీరు పంపిన యెడల వాటిని మా ఛానెల్ ద్వారా ప్రసారం చేయబోతున్నాం.

ప్రతి పౌరుడికి మీడియా ద్వారా ఎంపవర్ చేయడమే మా ధ్యేయం. ఈ సాధికారత వల్ల ప్రజలు తమ సమస్యల పట్ల చైతన్యం కలిగి సమాజ శ్రేయస్సుకు చేయూతనివ్వగలుగుతారు.

ఇందుకు మీకు కలిగే లాభాలు :

1. సొంత సమస్యలు గాని, ప్రజా సమస్యలు గాని పరిష్కారం అయ్యే మార్గాలు.
2. నాయకునిగా ఎదిగే అవకాశం
3. మీ ద్వారా వచ్చే ప్రకటనలపై 50 - డిస్కౌంట్.
4. మీ పెట్టుబడి ఎక్కువ రేట్లు అయ్యే అవకాశం.

ఇందుకు మీరు చేయవలసిందల్లా వాటాదారునిగా చేరటమే.

మీరు మీ కుటుంబ సభ్యులందరూ కలిపి స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి రూ. 2 లక్షలు అంతకు మించిన విలువ చేసే వాటాలు తీసుకోవాలి.

మీకు కావాలంటే 2026 వ సంవత్సరం తర్వాత మీ వాటాలను మార్కెట్లో తిరిగి అమ్ముకునే అవకాశం ఉంటుంది.

ప్రస్తుతం కేబుల్ టీవీ ఛానెల్ గా ఉన్న మాస్టర్ కీ టీవీ త్వరలోనే శాటిలైట్ ఛానెల్ గా మారనుంది.

పతి ఒక్కరినీ భాగస్వామ్యులు కావాల్సిందిగా ఆహ్వానిస్తున్నాం.
రాజ్యాధికార సాధనకు MAMలో భాగమైన మీడియాను బలోపేతం చేద్దాం.

రండి..! కదలి రండి..!

వివరాలకై సంప్రదించండి...

91549 58315 - 76600 27683

# 25న మంత్రి పువ్వాడ పర్యటనను ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలి: జడ్పీ చైర్మన్



మధిర మార్చి 21 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ఈనెల 25వ తారీఖున రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పర్యటనలో ప్రతి ఒక్కరూ దిగ్విజయం చేయాలని జడ్పీ చైర్మన్ లింగాల కామన్ రాజు కోరారు. అభివృద్ధి పనులకు పరిశీలించిన జడ్పీ చైర్మన్ లింగాలమధిర పట్టణంలో ఈనెల 25న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ నాయకులకు ప్రజాప్రతినిధులకు పిలుపునిచ్చారు. మంత్రి పర్యటన ఏర్పాట లో భాగంగా మధిర పట్టణంలో నూతనంగా నిర్మించిన ట్యాంక్బండ్ అభివృద్ధి పనులను సమీకృత మార్కెట్ భవనాన్నీ ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత, వైస్ చైర్ పర్సన్ శీలం విద్యాలత మధిర, కమిషనర్ అంబటి రమాదేవి పోలీస్ సిఐ వడ్డేపల్లి మురళి, కౌన్సిలర్ మల్లాది వాసుతో పాటు పలువురు కౌన్సిలర్లు బిఆర్ఎస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు రావూరి శ్రీనివాస్, కనుమూరి వెంకటేశ్వరరావు తదిరులతో మంత్రి పర్యటన ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధిర మున్సిపాలిటీ లో కోట్ల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పథకాలను మంత్రి చేతుల మీదుగా ప్రారంభించడంతోపాటు కొత్తగా చేపట్టనున్న పట్టణంలోని ప్రధాన రహదారిలోని తెలంగాణ తల్లి విగ్రహం నుండి ఎక్సైజ్ కార్యాలయం వరకు రోడ్డు విస్తరణ సెంట్రల్ లైటింగ్ పనులకు ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజలు చేయనున్నారని తెలిపారు. మధిర మున్సిపాలిటీకి అభివృద్ధి కోసం సీఎం హామీ మేరకు విడుదలైన రూ.30 కోట్లతో పట్టణ సుందరీ కరణ, వార్డులలో అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా మంత్రికి ఆత్కూరు రింగ్ రోడ్డు వద్ద స్వాగతం పలికి అక్కడి నుండి భారీ మోటార్ సైకిల్ ర్యాలీతో ట్యాంక్ బండ్ ప్రారంభోత్సవానికి అనంతరం సమీకృత మార్కెట్ భవనం ప్రారంభోత్సవానికి హాజరవుతారని తెలిపారు అక్కడి నుండి తెలంగాణ తల్లి విగ్రహం వద్ద సెంట్రల్ లైటింగ్ రోడ్డు విస్తరణ పనులకు భూమి పూజ చేసిన అనంతరం సాయంత్రం ఐదు గంటలకు టీవీఎం ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్న బహిరంగ సభలో మంత్రితోపాటు ప్రజాప్రతినిధులు పాల్గొంటారని లింగాల తెలిపారు. మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తో పాటు ఖమ్మం ఎంపీ లోక్సభ లో టిఆర్ఎస్ పార్టీ నేత నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాత మధు సీడ్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ కొండపాల కోటేశ్వరరావు తోపాటు పలువురు ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారని, వీరి పర్యటన నేపథ్యంలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి కార్యక్రమం విజయవంతమయ్యేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతతో కృషి చేయాలని లింగాల కమల్ రాజు కోరారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే మధిర శరవేగంగా అభివృద్ధి మధిర పెద్ద చెరువు ట్యాంక్ బండ్ ను సమీకృత వెజ్ %ఁ% నాన్ వెజ్ మార్కెట్ ను పరిశీలించిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజుఈ నెల 25వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా మధిర మున్సిపాలిటీ పరిధి లో నూతనంగా నిర్మించిన మధిర పెద్ద చెరువు ట్యాంక్ బండ్ సుందరీకరణ వెజ్ %ఁ% నాన్ వెజ్ నిర్మాణం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి వర్యులు పువ్వాడ అజయ్ కుమార్ , ఎంపీ నామా నాగేశ్వరరావు రాజ్యసభ సభ్యుల వద్దిరాజు రవి చంద్ర ,జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ఎమ్మెల్సీ తాత మధుసూదన్ ,విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ కొండ బాల కోటేశ్వరరావు చేతుల మీదుగా ప్రారంభం కానున్న పలు అభివృద్ధి కార్యక్రమాల ఏర్పాట్లను మదిర మున్సిపల్ చైర్మన్ మొండితోక లత, వైస్ చైర్మన్ విద్యాలత, కమిషనర్ రమాదేవి , కౌన్సిలర్లు వివిధ హోదాల్లో ఉన్న టిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## జయరాజు మృతదేహానికి నివాళు లర్పించిన డాక్టర్ కోటా రాంబాబు

**వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన ఆర్థిక సహాయం అందజేత**



బోనకల్ మార్చి 21 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని గొవిందాపురం(ఎల్) గ్రామంలో జెట్టం జయరాజు సోమవారం అనారోగ్యంతో అకాల మరణం పొందగా వారి మృతదేహానికి ప్రముఖ వైద్యులు జిల్లా నాయకులు డా.కోట రాంబాబు పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి మృతికి గల వివరాలు అడిగి తెలుసుకొని వారి కుటుంబాన్ని ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపి వారికి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మినేని కృష్ణ , కళ్యానపు నాగేశ్వరరావు , ముత్తారపు వెంకటేశ్వర్లు , కంచర్ల బాబు , చింతలచెరువు లక్ష్మీనారాయణ , షేక్ సలీం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోషణా పక్షోత్సవాలు



బోనకల్, మార్చి 21 ప్రజాపాలన ప్రతినిధి:మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో పోషణా పక్వాడకార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీడీపీఓ కమలప్రియ మాట్లాడుతూ మిడ్ డే మీల్స్ చిరుదాన్యాలపై అవగాహన కల్పించారు. చిరుదాన్యాలను గర్భిణీలు, పిల్లలకు అందించడం వలన ఆరోగ్యంగా ఉంటారన్నారు. గర్భిణీలలో రక్తహీనతను నివారించవచ్చని, పిల్లలలో పోషణా శక్తినిపెంపొందించవచ్చన్నారు. చిరుదాన్యాలతో వంటలు తయారీపై అవగాహన కల్పించారు. అనంతరం లబ్దిదారులతో పోషణా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రమాదేవి,అంగన్వాడీటీచర్లు రాణీ,జయలక్ష్మీ, విజయ, రమాదేవి. నిర్మల, శైలజ, పద్మ, అనిత తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

**జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**



మంచిర్యాల బ్యూరో, మార్చి21,. ప్రజాపాలన : ప్రభుత్వ ఆసుపత్రిలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. జి.సి. సుబ్బారాయుడు, ఆసుపత్రి పర్యవేక్షకులు డా. హరిశ్చంద్రారెడ్డితో కలిసి సందర్శించి ఆసుపత్రిలోని పలు వార్డులు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రిలో పరిశుభ్రత పాటించాలని, అవుట్ పేషెంట్, ఇన్ పేషెంట్, ఐ.సి.యు. వార్డులలో సిబ్బందిని ఉంచాలని, ఆసుపత్రి పరిసరాలలో ప్రతి రోజు పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, రోగులకు సమయానుసారంగా పోషకాహారాన్ని అందించాలని తెలిపారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సేవలపై ఎలాంటి ఫిర్యాదులు లేకుండా పనులు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. వైద్యాధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలని, సమన్వయంతో పని చేస్తూ రోగుల ఆరోగ్య రక్షణకు తగు చర్యలు తీసుకోవాలని, మూత్రశాలలు, శౌచాలయాలు, త్రాగునీటి సౌకర్యాలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన మహిళా ఆరోగ్యం కార్యక్రమంలో భాగంగా అందిస్తున్న సేవలు, జిల్లా ఆసుపత్రికి సిఫారసుపై వచ్చిన వారికి అందిస్తున్న వైద్య సేవలపై అధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా. నీరజ, ఆసుపత్రి సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ సీడింగ్ గ్రామపంచాయతీలను సందర్శించిన చేసిన ఎంపీడీవో



బోనకల్ ,మార్చి 21 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని ఆధార్ సీడింగ్ గ్రామ పంచాయతీలోని మంగళవారం నారాయణపురం, జానకీపురం బ్రాహ్మణపల్లి రావినూతల, పెద్ద బీరవల్లి, చిన్న బీరవల్లిలకు చెందిన వేతనదారుల కోసం చిన్నబీరవల్లి గ్రామపంచాయతీలోని ఆధార్ అథెంటికేషన్ సెంటర్ను ఎంపీడీవో బోడెపూడి వేణుమాధవ్ సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీవో బసవోజు కృష్ణకుమారి, ఆయా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు, అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ నవీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



మంచిర్యాల బ్యూరో, మార్చ్ 21, ప్రజాపాలన :జిల్లాలో ఆధార్ నవీకరణ ప్రక్రియను వేగవంతం చేసే దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఆధార్ నవీకరణ ప్రక్రియపై ఏర్పాటు చేసిన సమావేశంలో పోలీసు, రెవెన్యూ, విద్య, పంచాయతీ, సంక్షేమ శాఖల అధికారులు, యు.ఐ.డి.ఎ.ఐ. అసిస్టెంట్ మేనేజర్, ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆధార్ కార్డు పొంది 10 సంవత్సరాలు పూర్తయిన ప్రతి ఒక్కరు తమ ఆధార్కార్డును పూర్తి వివరాలతో నవీకరించుకోవాలని అన్నారు. ఆధార్ అప్డేట్ ద్వారా జీవన సౌలభ్యం సులభతరమవుతుందని, ఒకే దేశం ఒక రేషన్ కార్డు కార్యక్రమం క్రింద లబ్దిదారులు దేశంలో ఎక్కడి నుండైనా రేషన్ పొందవచ్చని, బ్యాంక్ ఖాతా తెరువడం తేలికవుతుందని తెలిపారు. దాదాపు 1000 ప్రభుత్వ పథకాలు / కార్యక్రమాల ప్రయోజనాల ఫలాలను లబ్దిదారులు పొందుతున్నారని, ఆధార్ను ఉపయోగించి మొబైల్ సిమ్ పొందడం. సులభతరమవుతుందని, వివిధ స్కాలర్షిప్ పథకాలకు మెరుగైన సౌలభ్యమని, తప్పిపోయిన కటుంబ సభ్యులను ఆధార్ సహాయంతో తిరిగి వారి కుటుంబాలతో కలవడం సాధ్యమవుతుందని తెలిపారు. ఆదాయపు పన్ను చెల్లింపుదారు అయితే ఐ.టి. రిటర్న్ లను సులభంగా ఈ-వెరిఫై చేయవచ్చని తెలిపారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో 0-5 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు పాఠశాలల్లో ఆధార్ అప్డేట్ కొరకు వారి తల్లి / తండ్రి బయోమెట్రిక్ తీసుకోవడం జరుగుతుందని, 5 నుండి 18 సం.ల వయస్సు గల బాలబాలికలకు అంగన్వాడీ కేంద్రాలు, ఆశా వర్కర్ల ఆధ్వర్యంలో మొబలైజేషన్ ద్వారా ప్రతి ఒక్కరికి ఆధార్ అప్డేట్ చేయడం జరుగుతుందని తెలిపారు. . అనంతరం ఆధార్ నమోదు ప్రక్రియకు సంబంధించిన గోడపతులను ఆవిష్కరించారు. ఆధార్ నవీకరణ సంబంధిత ఫిర్యాదులు, సలహాల కొరకు టోల్ ఫ్రీ నం.1947, ఈ-మెయిల్ help@uida i.gov.in ద్వారా సంప్రదిం చవచ్చని, ఆన్లైన్లో https://myaadhar.uidai.gov.in వెబ్సైట్ ద్వారా ఆధార్ నవీకరణ చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, జిల్లా స్థాయి ఆధార్ పర్యవేక్షణ కమిటీ కన్వీనర్ బి. శ్రీరాములు, సభ్యులు గౌతమ్ గోసాయి, ప్రతినిధి మహ్మద్ సుబాన్, ఈ.డి.ఎం. జి. సునిల్ కుమార్, సీనియర్ మేనేజర్ టి.వెంకటస్వామి, సి.డి.పి.ఓ.లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరి గుండెల్లో చెరగని ముద్రను సొంతం చేసుకున్నా: బొమ్మెర



ఎర్రుపాలెం మార్చి 21 ప్రజాపాలన ప్రతినిధి :ఎర్రుపాలెం మండలంలో మంగళవారం నాడు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర పార్టీ నాయకులు, మధిర నియోజకవర్గ మాజీ ఇన్చార్జి బొమ్మెర రాంమ్మూర్తి ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుడిగా,బీఆర్ఎస్ పార్టీని ఈ మధిర నియోజకవర్గంలో బలోపేతం చేసిన నాయకుడిగా ప్రతి ఒక్కరి గుండెల్లో చెరగని మద్ర పడ్డదని,ఈ నియోజకవర్గ ప్రజల ఆశలను,అకాంక్షలను తీర్చేదాక అలుపెరుగని పోరాటం చేస్తూనే ఉంటాని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఈ 9 ఏండ్లలోనే కనీవినీ ఎరగని రీతిలో గొప్ప అభివృద్ధి సాదించిందని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేసీఆర్ తీసుకున్న ఎన్నో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు ఈ దేశానికే ఆదర్శమైనవని తిలియజేసారు.మధిర నియోజకవర్గం ఆశించినంతగా అభివృద్ధి జరగక పోవడానికి ఇక్కడ అదికార పక్ష ఎంమ్మెల్యే లేకపోవడమే కారణమన్నారు.ఈసారి ఎన్నికల్లో మధిర ఎంమ్మెల్యే సీటు బీఆర్ఎస్ పార్టీ 100% గెలుస్తుందని ధీమా వ్యక్తం చేసారు.ఒక్క అవకాశం ఇస్తే మధిర అభివృద్ధి ఎలా ఉంటుందో చేసి చూపిస్తానని మధిర నియోజక వర్గ ప్రజలను కోరారు.ఒక ఉద్యమ కారుడిగా నియోజకవర్గంలోని ప్రజల ఆత్మగౌరవాన్ని పెంచేవిదంగా నా ప్రవర్తన,పనితనం ఉంటుందని బరోసా ఇచ్చారు,ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఎంత దూరమైనా వెళ్ళి,ఎవ్వరినైనా ఎదిరించి అభివృద్ధి సాదిస్తానని తెలిపారు. నేను మాత్రం ఈ సారి ఎన్నికల బరిలో ఉంటానని తెలిపారు.ఈ ప్రాంతంలో పార్టీకి ఆద్యుడినై,ఎన్నో త్యాగాలు చేసిన ఉద్యమ కారుడిగా కేసీఆర్ నాకే అవశం ఇస్తారని ఆశాబావం వ్యక్తంచేసారు.కానీ పూజ్యులు కేసీఆర్ మాటను జవదాటనని ఎవరికి సీట్ వచ్చిన గెలుపు కోసం శక్తి వంచన లేకుండా పోరాడుతానని తెలిపారు.సీఎం కేసీఆర్ ప్రతి గ్రామాల్లో చేసిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలే బిఆర్ఎస్ పార్టీ గెలుపుకు శ్రీరామరక్ష అని తెలిపారు.బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సీఎం కేసీఆర్ వెంట ఉండి కష్టపడి పనిచేసి మూడవసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ని చేద్దామని ప్రజలకు విజప్తి చేసారు.

## రైలు కిందపడి వృద్ధుడి ఆత్మహత్య



మధిర రూరల్ మార్చి21 ప్రజాపాలన ప్రతినిధి:మండలం పరిధిలో మంగళవారం నాడువ్యక్తిగత కుటుంబ అనారోగ్య కారణాలతో విరక్తి చెందిన వృద్ధుడు రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం దెందుకూరు సమీపంలో జరిగింది. ఈ ప్రమాదానికి సంబంధించి రైల్వే జి ఆర్ పి హెడ్ కానిస్టేబుల్ ఎస్ వేణుగోపాల్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.మధిర- తొడ్లగోపవరం రైల్వే స్టేషన్ల మధ్య దెందుకూరు శుక్రవారిపేట ఊరు రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద కె ఎం నెంబర్. 534/19 వద్ద అప్లై పట్టాలు ఎగువకు వెళుతున్న 22613 శ్రద్ధ సేతు ఎక్స్ప్రెస్ రైలు బండి క్రింద పడి తన వ్యక్తిగత కారణాలు తో దెందుకూరు గ్రామానికి చెందిన కొలకలూరి వెంకటేశ్వర్లు 60 వ్యక్తి ఆత్మ హత్య చేసుకున్నట్లు హెచ్ సి తెలిపారు. ఇట్టి కేసు ను ఖమ్మం జి ఆర్ పి ఎస్ ఐ భాస్కర్ రావు నమోదుచేయగా,తాను దర్యాప్తుచేస్తున్నట్లు హెచ్లు సి తెలిపారు. శవాన్ని అన్నం సేవా ఫౌండేషన్ అన్నం శ్రీనివాస రావు సిబ్బంది మునుగోటి నరసింహారావు సహకారం తో మధిర ప్రభుత్వ ఆసుపత్రి కి పోస్ట్ మార్టం నిమిత్తం తలరించినట్లు ఆయన తెలిపారు.

## విద్యుత్ శాఖ వారి విజ్ఞప్తి రైతులు స్తంభాలు ఏర్పాటు చేయాలి



మధిర రూరల్ మార్చ్ 21 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో ఇటీవల కురిసిన వర్షాలకు విద్యుత్ స్తంభాలు విరిగి పోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మధిర మండలం బుచ్చిరెడ్డిపాలెం గ్రామ రెవెన్యూ పరిధిలో వంగవీడు గ్రామ రైతులు విద్యుత్ అంతరాయంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి కొత్త స్తంభాలు ఏర్పాటు చేసి విద్యుత్ లైన్ పునరుద్ధరణ చేయవలసిందిగా రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు మందా సైదులు విజ్ఞప్తి చేశారు.

## మర్పల్లి మండలంలో పలు గ్రామాల్లో పంట నష్టాన్ని పరిశీలన మాజీ మంత్రి బిజెపి నాయకులు ఏ చంద్రశేఖర్



వికారాబాద్ బ్యూరో 21 మార్చి ప్రజాపాలన : వికారాబాద్ నియోజకవర్గం మర్పల్లి మండలంలో పలు గ్రామాల్లో వడగండ్ల వానకు నష్టపోయిన పంటలను పరిశీలించామని మాజీమంత్రిడాక్టర్ ఏ చంద్రశేఖర్, మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎకరాకు లక్ష రూపాయల నష్టపరిహం అలాగే రైతు రుణమాఫి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సదానందరెడ్డి, మర్పల్లి మండల అధ్యక్షులు మల్లేశ్, పాండు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, శ్రీధర్ రెడ్డి, శివప్రసాద్, మురళి కృష్ణ గౌడ్, రామేశ్వర్, నరోత్తం రెడ్డి, బుచ్చి రెడ్డి, నరేందర్ రెడ్డి, యాదయ్య, శంకర్, మధుసూదన్ రెడ్డి తదితరలు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను పరిశీలించిన అదనపు కలెక్టర్ ఏ. మధుసూదన్



బోనకల్ ,మార్చి 21 ప్రజాపాలన ప్రతినిధి: మండలంలోని లక్ష్మీపురం, గార్లపాడు, రావావ్రం గ్రామాలలో ఈదురు గాలులు, అకాల వర్షం వలన దెబ్బతిన్న మొక్కజొన్న పంటను జిల్లా అదనపు కలెక్టర్ ఏ మధుసూదన్ సోమవారం పరిశీలించారు. జరిగిన పంట నష్టం నివేదికను ప్రభుత్వానికి పంపిస్తాము అని రైతులకి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎమ్. విజయనిర్మల, డిప్యూటీ తహశీల్దార్ యెస్. శ్వేతా , మండల వ్యవసాయ అధికారి ఏ. శరత్ బాబు, గిర్దావర్ జి.సత్యనారాయణ , మండల రైతు బంధు సమితి అధ్యక్షులు వేమూరి ప్రసాద్ , వ్యవసాయ విస్తరణ అధికారి బి. శ్రీకాంత్, సర్పంచులు గోవిందాపురం (ఎల్) ఉమ్మినేని బాబు , ఉప సర్పంచ్ (లక్ష్మీపురం)జి. ఉమ , గ్రామ రైతు బంధు సమితి అధ్యక్షులు కేతినేని సత్యనారాయణ (గార్లపాడు), వెనిగెళ్ళ మురళి,(లక్ష్మీపురం), గార్లపాడు ఎంపిటిసి ముక్కపాటి అప్పారావు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## అమావాస్య సంధర్భంగా వాసవీ క్లబ్ అన్నదానాలు



మంచిర్యాల టౌన్, మార్చి 21, ప్రజాపాలన : మంచిర్యాల వాసవీక్లబ్ ఆధ్వర్యంలో అమావాస్యను పురస్కరించుకుని మంగళవారం రెండు చోట్ల అన్నదానాలను నిర్వహించారు. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ముందు దాత గజ్జెల కిరణ్ కుమార్ దంపతుల సహకారంతో, రైల్వేస్టేషన్ ఎదురుగా స్వర్గీయ నలుమాసు కిషన్ జ్ఞాపకార్థం వారి కుటుంబసభ్యుల సహకారంతో నిరుపేదలకు అన్నదానాలను నిర్వహించారు. ప్రతీ నెల అమావాస్య సంధర్భంగా నిర్వహిస్తున్న వాసవీక్లబ్ సేవలలో భాగంగా ఈ అన్నదానాలను నిర్వహించడంతో పాటు మానసిక వికలాంగుల పునరావాస కేంద్రంలోని మానసిక వికలాంగులకు కూడా భోజనంను అందజేశారు. ఈ అన్నదాన కార్యక్రమాలలో వాసవీక్లబ్ అంతర్జాతీయ సీనియర్ ఉపాధ్యక్షుడు ముక్తా శ్రీనివాస్, జిల్లా గవర్నర్ కొండా చంద్రశేఖర్, క్యాబినెట్ సెక్రటరి అప్పాల శ్రీధర్, తదిరతులు పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లా ప్రజలకు కలెక్టర్ ఉగాది శుభాకాంక్షలు



వికారాబాద్ బ్యూరో 21 మార్చి ప్రజాపాలన : తెలుగు నూతన సంవత్సరం శ్రీ శోభకృత్ నామ ఉగాది పర్వదినం సందర్భంగా జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది పండుగకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, ఈ తెలుగు నూతన సంవత్సరాదిలో కొత్త ఆలోచనలు, ఆశయాలు, లక్ష్యాలతో ముందుకు సాగాలని, అందరు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో విలసిల్లాలని కలెక్టర్ నారాయణరెడ్డి ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరు తమకంటూ నూతన లక్ష్యాలను నిర్దేశించుకొని, ఆ లక్ష్యాలను అందుకునేందుకు ప్రణాళికబద్ధంగా ముందుకు సాగాలని సూచించారు.

## తమ ప్లాట్లకు కబ్జాదారుల నుంచి రక్షణ కల్పించాలని పోలీసులకు విజ్ఞప్తి

మేడిపల్లి, మార్చి 21 (ప్రజాపాలన ప్రతినిధి) :తమకు,తమ ప్లాట్లకు కబ్జాదారుల నుంచి రక్షణ కల్పించాలని ప్లాట్ల యజమానులు సి. శ్రీ కాంత్, బి. ప్రభాకర్, కె. మహీపాల్ రెడ్డి, సంజీవరాజు,గోవర్ధన్ రెడ్డి, అనంతరెడ్డి,నర్సింహారెడ్డిలు పోలీసులకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఉప్పల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఘట్కేసర్ మండలం వెంకటాపూర్ గ్రామ పంచాయితీ పరిధిలోని సర్వే నెంబర్ 795 లో 32 ప్లాట్ల యజమానులు తమ ప్లాట్లకు కబ్జాదారుల నుంచి రక్షణ కల్పించాలని పోలీసులకు విజ్ఞప్తి చేస్తున్నారు. 1993 సంవత్సరంలో తాము ప్లాట్లును మహమ్మద్ ఖాసీమ్, వికార్, హమీద్, సిద్ధి కీల నుంచి కొనుగోలు చేసి ఆ స్థలంలో ప్రహరిగోడలను, ఇండ్లను నిర్మించుకుని నివాసం ఏర్పరచుకున్నామన్నారు. ఇల్లు నిర్మించుకున్న తరువాత గ్రామ పంచాయితి నుంచి ఇంటి నెంబర్లు తీసుకొని, ఇంటిపన్ను చెల్లిస్తూన్నామని తెలియజేశారు. అప్పటి నుంచి కరెంటు మీటర్లు కూడా ఉన్నాయని తెలిపారు. ఈ క్రమంలో 2017లో జంగారెడ్డి, భగవంతారెడ్డి వారి అనుచరులతో కలిసి కొన్ని ప్రహరి గోడలను కూల్చి కబ్జాకు యత్నించడంలో అప్పట్లో ప్లాట్ల యజమానుల ఫిర్యాదు మేరకు ఘట్ కేసర్ పోలీసులు కేసునమోదు చేశారు. ఇట్టి కేసుపై కోర్టు విచారణ కొనసాగుతోంది. ఇదిలా ఉండగా తాజాగా ఫిబ్రవరి 23న అర్ధరాత్రి మళ్ళీ అదే వ్యక్తులు జంగారెడ్డి, భగవంత్ రెడ్డి వారి అనుచరులైన సంజీవ, విగ్నేష్ మరో వంద మందితో కలిసి మా ప్లాట్లు (నెంబర్లు 8 నుంచి 14 వరకు ఉన్న ప్రహరి గోడలను, గదులను, కరెంటు మీటర్లలను ధ్వంసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై బాధితులమైన మేము శ్రీకాంత్, సంజీవరాజు, మహీపాల్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, ప్రభాకర్లు కలిసి ఘటకేసర్ పోలీసులకు ఫిర్యాదు చేసామని తెలిపారు. దీనిపై పోలీసులు కేసు187/2023 (24-02- 2023) నమోదు చేశారు. ఆ తర్వాత తిరిగి కిరాయి గుండాలను ప్లాట్లలో మోహరింపజేసి కబ్జాకు యత్నంచగా మా ఫిర్యాదుపై పోలీసు మరో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. తిరిగి మూడోసారి 3-3-2023 నాడు అర్ధరాత్రి దాటిన తరువాత 3 గంటల ప్రాంతంలో అదే ప్లాట్లను కబ్జా చేసేందుకు యత్నించి తాత్కాలిక నిర్మాణాలను కూల్చి వేసిన జంగారెడ్డి, భగవంత్ రెడ్డి, సత్యనారాయణ, విఘ్నేష్, సంజీవ వారి అనుచరులపై కేసు నమోదు చేశారని వారు చెప్పారు. ఈ కేసులపై స్టే ఇవ్వాల్సిందిగా మూడు కేసుల్లో నిందితులు హైకోర్టును ఆశ్రయిస్తే కోర్టు మాత్రం కేసు విచారణకు అన్ని డ్యాక్యుమెంట్లు సమర్పించి సహకరించాలని ఆదేశించింది. ఈ వివాదంలో ఓ న్యాయవాది వ్యక్తిగతంగా కల్పించుకుని నిందితుల తరుపున చట్ట వ్యతిరేఖ శక్తులతో కలిసి తమ ప్లాట్ల వద్దకు వచ్చి ఆ ఇండ్లలో ఉన్నవారిని బెదిరిస్తున్నారని తెలియజేశారు. మాకు, మా ప్లాట్లకు నిందితుల నుంచి ప్రాణహాని ఉందని తెలిపారు. కావున ప్రభుత్వం, పోలీసు ఉన్నతాధికారులు స్పందించి తమకు రక్షణ కల్పించాలని వారు కోరుతున్నారు.

## ఎంపిటిసిలతో కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం





ప్రజాపాలన షాబాద్: షాబాద్ మండల్ మన్మరి గ్రామంలో 10 గ్రామాల బిఆర్ఎస్ పార్టీ సర్పంచులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎంపిటిసిలతో కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగిందిలి లిఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కాలే యాదయ్య జెడ్పిటిసి అవినాష్ రెడ్డి రావడం జరిగింది.లిఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య జెడ్పిటిసి అవినాష్ రెడ్డి మాట్లాడుతూ షాబాద్ మండలంలోని మన్మరి గ్రామంలో కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించడం ముఖ్య ఉద్దేశం మన్మరి గ్రామం వెనుకబడి ఉంది ఈ గ్రామానికి ఎలాంటి అభివృద్ధి పనులు జరగడం లేదు కనుకనే మన్మరిగామ బిఆర్ఎస్ నాయకులు పట్టు పట్టి ఎలాగైనా మా గ్రామానికి నిధులు ఇవ్వమని పలుమార్లు విన్నవించుకోవడం జరిగిందిలి లిఅభివృద్ధికి నోచుకోని మా గ్రామానికి ఎన్నో కొన్ని నిధులు ఇచ్చి గ్రామంలోని ప్రజల ఆవేదనను తీర్చమని కోరారు అధికార పార్టీ సర్పంచిలేని లోటు షాబాద్ మండలంలో ఏ గ్రామమైన ఉందంటే అది మన్మరి గ్రామమే నని ఆవేదన వ్యక్తం చేశారని అన్నారులి లిఅందుకనే ఈ ఆత్మీయ సమ్మేలా కార్యక్రమాన్ని మన్మరి గ్రామంలో నిర్వహించి మన్మరి గ్రామంలోని సమస్యలను తెలుసుకుని తద్వారా ఆ సమస్యలను తీర్చడానికి అవకాశం ఉంటుందని అన్నారు అంతేగాని సమస్యలు తీర్చడానికి వచ్చిన అధికారులపై లొల్లి చేస్తే ఉన్న సమస్యల అలాగే ఉండి కొత్త సమస్యలు వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు జరిగిపోయిన తప్పు ఎలాగో జరిగిపోయింది వచ్చే సర్పంచ్ ఎన్నికల్లో పక్కా ప్రణాళికలతో నాయకులు శ్రమించి అధికార పార్టీ సర్పంచిని గెలిపించుకోనీ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని అన్నారు ప్రస్తుతానికి కొన్ని అభివృద్ధి పనులకి నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు ఇవి పూర్తయిన తర్వాత ఇంకా కొన్ని నిధులు ఇస్తామని హామీ ఇచ్చారు లి లిఅనంతరం ఎమ్మెల్యే కాలే యాదయ్య జెడ్పిటిసి అవినాష్ రెడ్డికి మన్మరి బిఆర్ఎస్ నాయకులు పూలమాలు శాలువాలతో సన్మానించడం జరిగిందిలి లిఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు మన్మరి గ్రామ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పాండురంగారావు ఆరిఫ్ గ్రామ గ్రామ కమిటీ అధ్యక్షుడు కావలి యాదయ్య బండ నర్సింహారెడ్డి ఆర్క నరసింహారెడ్డి గుడిసె రాములు కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ కందిమన నర్సింలు గౌడ్ మాజీ డైరెక్టర్ పుల్లన్నగారి శ్రీనివాస్ రెడ్డి కందివనం సత్యనారాయణ గౌడ్ శంకరయ్య గౌడ్ హర్షద్ కుర్షిద్ షాక్ చంద్రయ్య బండరాజు శ్రీశైలం గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు సతీష్ టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సేర్ఫ్ ఉద్యోగులు కేసీఆర్ కు పాలాభిషేకం



బోనకల్, మార్చి 21 ప్రజా పాలన ప్రతినిధి:సేర్ఫ్ ఉద్యోగుల కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్యాడర్ %ఒ% పే స్కేల్ జీవో 11 ద్వారా ఇచ్చిన సందర్భముగా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసినందుకు సెర్ప్ సిబ్బంది స్నేహం జలి మండల సమాఖ్య సిసి సభ్యులు ముఖ్య మంత్రి కెసిఆర్ కి సోమవారం పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కంకణాల సౌభాగ్యం, ఎంపీడీవో బోడేపూడి వేణుమాధవ్, ఏపీఎం పద్మ లత, సీసీలు కె వెంకటేశ్వర్లు, కే పుల్లయ్య,, జి శ్రీనివాసరావు, లావూరి ఝాన్సీ భాయ్, జె శోభ, అకౌంటెంట్ రత్న కుమారి,కంప్యూటర్ ఆపరేటర్ ఎండి సలాం, మండల సమాఖ్య అధ్యక్షరాలు అజ్మీర సోనీ, ఎమ్మెస్ ఈసీ మెంబర్స్ పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలి



శంకరపట్నం మార్చి 21 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఊకంటి మధుకర్ విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మధుకర్ మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయారని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణ విపత్తు సహాయంగా రైతులకు ఎకరాకు 40 వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని కోరారు గత ప్రభుత్వాలు అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు వెంటనే ఆర్థిక సాయం అందించారన్నారు రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధుతో రైతులు మభ్యపెడుతూ ఎలాంటి సహాయ సహకారాలు అందించడం లేదని తక్షణమే ప్రభుత్వము నష్టపోయిన రైతులకు సహాయం అందించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అంబల్పూర్ మాజీ సర్పంచ్ తుమ్మేటి రాజిరెడ్డి కాంగ్రెస్ నాయకులు కళ్ళేపెల్లి రాజయ్య కోరెం రాజిరెడ్డి నిలవేణి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం

### విద్యాశాఖ అధికారి పార్శి అశోక్



ఆసిఫాబాద్ జిల్లా మార్చి 21 (ప్రజాపాలన,ప్రతినిధి) : పదవ తరగతి విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాన్ని పెట్టుకుని దాన్ని సాధించుకునేందుకు కలలు కణాలని జిల్లా విద్యాశాఖ అధికారి పార్శి అశోక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని జనకాపూర్ జడ్పి ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన పదవ తరగతి విద్యార్థుల వీడుకోలు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు మార్గ నిర్దేశం చేశారు. 10 లో 10 జీపీఏ సాధించడమే లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. దీని ద్వారా “బాసర ఐఐఐటి లో సీటు సాధించి”20 సంవత్సరాల వయసులోనే మంచి ప్యాకేజీ తో ఉద్యోగం సంపాదించుకోవచ్చని సూచించారు. ఇంటర్ లో తనకు నచ్చిన గ్రూపులో చేరి ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనైనా చదువును ఆపరాదన్నారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా జెడ్పిటిసి అరిగెల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల కృషి వల్ల చదువులతో పాటు ఈ పాఠశాలకు క్రీడా మైదానం లాంటి వసతులు చేకూరడం అభినందనీయమన్నారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరినప్పుడే గురువులకు ఆనందమన్నారు. ఎంపీపీ అరిగేల మల్లికార్జున్ మాట్లాడుతూ ప్రణాళిక బద్ధంగా చదివి పరీక్షలకు ఆత్మవిశ్వాసంతో చదువుకోవాలన్నారు. పాఠశాల క్రీడా మైదానం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ ఎం ఉదయ్ బాబు, ప్రధానోపాధ్యాయులు సుభాష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా కొనసాగుతున్న ఇంటర్ ఐచ్చిక పరీక్షలు: డిఐఈఓ శ్రీధర్ సుమన్



ఆసిఫాబాద్ జిల్లా మార్చి 21 (ప్రజాపాలన ప్రతినిధి) : జిల్లాలో 5 వ రోజు జరిగిన ఇంటర్మీడియేట్ పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా మాధ్యమిక విద్యాధికారి శ్రీధర్ సుమన్' తెలిపారు. మంగళవారం ద్వితీయ నం జనరల్ గణితం,బాటనీ, సివిక్స్ సబ్జెక్టులతో ఐచ్చిక పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా జనరల్ 4021, ఒకేషనల్ 700 మొత్తం 4721 మంది విద్యార్థులకు గాను జనరల్ 3902, ఒకేషనల్ 658 మంది మొత్తం 4560 మంది విద్యార్థులు హాజరయ్యారు. మొత్తం 161 మంది గైర్హాజరయ్యారు. పరీక్షల్లో ఎప్పటికప్పుడు గైర్హాజరు విద్యార్థుల బార్ కోడ్ స్కానింగ్ పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. దహేగాం, కాగజ్ నగర్ లోని పలు పరీక్షా కేంద్రాలను డీఈసీ బృంద సభ్యులు సందర్శించారు. పరీక్షల నిమిత్తం ఏర్పాటు చేసిన 20 పరీక్షా కేంద్రాలలో వైద్య సిబ్బంది, బందోబస్తు పోలీస్ సిబ్బంది సకాలంలో విధులకు హాజరయ్యారు. ప్రశ్నాపత్రాల్లో అక్షర దోషాలను డిపార్ట్మెంటల్ అధికారులు, ఛీఫ్ సూపరింటెండెంట్లు ఎప్పటికపుడు విద్యార్థులకు తెలియజేస్తున్నారు. పరీక్షా కేంద్రాలను పర్యవేక్షించడానికి డీఈసీ బృందం,1 ఫ్లయింగ్ స్క్వాడ్ త్రిసభ్య టీం, 4గురు సిట్టింగ్ స్క్వాడ్ లు పర్యవేక్షించినట్లు తెలిపారు. పరీక్షల బండిళ్లను సకాలంలో పోస్టాఫీసుల ద్వారా పంపినట్లు తెలిపారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

బుధవారం 22, మార్చి 2023

# అప్పుల్లోనే ఆ రాష్ట్రాల అభివృద్ధి!

ఏటాఫిబ్రవరి, మార్చి నెలలు వచ్చేసరికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టడంలో తలమునకలై ఉంటాయి. భారతదేశ ఆర్థిక వ్యవస్థను పటిష్ఠం చేసేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ సారథ్యంలోని బిజెపి ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్‌లో అనేక చర్యలు ప్రకటించింది. ముఖ్యంగా దేశ సంపదను పెంచే మూలధన వ్యయాన్ని పెంచడం, రైల్వే, రవాణా, రహదార్లు, రేవులు మొదలైన మౌలిక సదుపాయాలకు పెట్టుబడులు పెంచడం, విద్య, వైద్య రంగాలకు నిధులు పెంచడం వంటి నిర్ణయాల ద్వారా దేశంలో అభివృద్ధి వేగం ఏ మాత్రం తగ్గకుండా చూడడంపై మోదీ ప్రభుత్వం ప్రాధాన్యతనిచ్చింది. మూలధన వ్యయం పెంచేందుకు రాష్ట్రాలకు కేంద్రమే 50 ఏళ్ల లోపు చెల్లించగలిగే రూ. లక్ష కోట్ల మేరకు వడ్డీ లేని రుణాన్ని కేటాయించింది. అయితే విషాదకరమేమంటే ప్రాంతీయ పార్టీలు అధికారంలో ఉన్న ప్రభుత్వాలు దేశ సంపదను పెంచడంలో ఏ మాత్రం శ్రద్ధ వహించకపోగా, అభివృద్ధి పూర్తిగా నిర్లక్ష్యం చేసి, భారీ అప్పులు చేయడం, రెవిన్యూ లోటును పెంచడం, ఒక దూరదృష్టి అంటూ లేకుండా వ్యవహరిస్తూ మోదీ ప్రభుత్వ చర్యల ఫలితాలను నీరు కార్చే ప్రయత్నాలు చేస్తున్నాయి. పశ్చిమబెంగాల్, బిహార్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడుతో సహా వివిధ ప్రాంతీయ పార్టీల రాష్ట్ర ప్రభుత్వాలు భారీ ఎత్తున బడ్జెట్ పెట్టుబడులు ప్రకటించడంలో పోటీపడడం ఒక హాస్యాస్పదమైన విషయం. ఎందుకంటే భారీ బడ్జెట్ పెట్టుబడికీ, జరిగిన అభివృద్ధికీ ఏ సంవత్సరంలోనూ ఏ మాత్రం పొంతన కనపడదు. బెంగాల్‌లో మమత ప్రభుత్వం ఈ ఊడాది అత్యధికస్థాయిలో రూ.3.39 లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టింది. ఈ బడ్జెట్ కంటే రెట్టింపు స్థాయిలో ఆమె ప్రభుత్వం అప్పులు చేసింది. దాదాపు రూ. 6.48 లక్షల కోట్ల అప్పులున్న బెంగాల్‌లో ప్రతి పౌరుడిపై రూ.59వేల మేరకు అప్పు ఉన్నది! కేరళ, పంజాబ్, బిహార్ రాష్ట్రాల్లో ఆర్థిక పరిస్థితి కూడా చాలా ఘోరంగా ఉన్నది. స్థూల దేశీయోత్పత్తిలో రుణాలు పంజాబ్‌లో 48.5శాతం, కేరళలో 37.2 శాతం, బిహార్‌లో 38శాతం మేరకు దాటిపోయాయి. ప్రాంతీయ పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలన్నిటికీ కేంద్రం నుంచి బదిలీలు పెరిగినప్పటికీ వాటి స్వంత ఆదాయం పడిపోతూనే ఉన్నది. విద్య, ఆరోగ్యం, రహదారులు, వంతెనలకు ఆయా రాష్ట్రాల్లో పెట్టే పెట్టుబడులు వాటి సగటు వ్యయం కంటే ఎంతో తక్కువ.ఏపీలో జగన్ సర్కార్ కూడా ఈ విషయంలో రెండాకులు ఎక్కువే చదివింది. బెంగాల్ మాదిరే ఏపీలో కూడా ఎడాపెడా ప్రభుత్వ ఆస్తులను ఆమ్మేస్తున్నారు. ఇటీవల జగన్ సర్కార్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో భారీగా 2.79 లక్షల కోట్ల పెట్టుబడిని పెట్టామన్న ప్రచార ఆర్భాటం, ఊకదంపుడు ఉపన్యాసాలు తప్ప అందులో రాష్ట్ర ప్రభుత్వ పెట్టుబడి ఎంతో జగన్ ప్రభుత్వం ప్రజలకు చెప్పే అవకాశాలు లేవు. ఈ మొత్తంలో రూ. లక్షా 60వేల కోట్లకు పైగా అప్పులు, కేంద్ర సహాయం, కేంద్రం నుంచే వచ్చే పన్నులు అధికంగా ఉంటాయి. అసలు రాష్ట్ర ఆదాయం పెంచేందుకు తాము అనుసరిస్తున్న మార్గాలేమిటో జగన్ సర్కార్ ప్రకటించదు. భారీగా కేటాయింపులు జరిగితే సరిపోదు, వాటిలో కనీసం నాలుగోవంతైనా ఖర్చు పెట్టిన దాఖలాలు కనపడవు. కనపడితే ఇవాళ ఆంధ్ర ప్రదేశ్‌లో రహదారులు ఎందుకింత ఘోరంగా ఉంటాయి? కేటాయింపులకు తగ్గట్లు మౌలికసదుపాయాలపై ఖర్చు పెడితే పలు నీటిపారుదల ప్రాజెక్టులు నత్తనడక ఎందుకు నడుస్తాయి? ఉద్యోగులకు కనీసం ప్రతి నెలా సమయానికి జీతాలు చెల్లించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు విఫలమవుతోంది? విద్య, వైద్యం, పారిశ్రామికరంగం, నీటిపారుదల వంటి ప్రాథమిక రంగాలకు నిధులు ఎందుకు తగ్గిపోతాయి? జగన్ తన ప్రభుత్వం చివరి సంవత్సరం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో అరచేతిలో స్వర్గం చూపించే ప్రయత్నం చేశారు. కాని నిజానికి అది దివాళాకోరు బడ్జెట్ అని చెప్పక తప్పదు. తాము 6.81 లక్షల మందికి ఉపాధి కల్పించామని అబద్ధాలు చెపితే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. వాలంటీర్లను మినహా ఎంతమందిని ఎక్కడెక్కడ నియమించారో, జగన్ సర్కార్ శ్వేతపత్రం ప్రచురించగలదా?నిజానికి ఆంధ్రప్రదేశ్ కంటే చిన్న రాష్ట్రమైన తెలంగాణలో బడ్జెట్ కేటాయింపులు ఎక్కువే ఉన్నాయి. తెలంగాణలో కెసిఆర్ సర్కార్ గత ఫిబ్రవరిలో 2023%--%24 సంవత్సరానికి 2.90లక్షల కోట్ల మేరకు బడ్జెట్‌ను ప్రకటించింది. ప్రతి ఏడాదీ ఇలాంటి గిమ్మిక్కులు చేసే తెలంగాణలో సవరించిన అంచనాల వరకు వచ్చేసరికి ప్రకటించిన మొత్తానికీ, ఖర్చు చేసిన మొత్తానికీ వ్యత్యాసం అధికంగా ఉంటుంది. చాలా రంగాల్లో ప్రకటించిన మొత్తంలో కేవలం 50శాతం కూడా ఖర్చు పెట్టిన దాఖలాలు లేవు. గత ఏడాది కంటే రూ. 40వేల కోట్లు అధికంగా కేటాయించినంత మాత్రాన కేసిఆర్ సర్కార్ హయాంలో తెలంగాణ అభివృద్ధి ఏమంత చెప్పుకోదగ్గ విధంగా లేదు. రెవిన్యూ వసూళ్లు 2.16 లక్షల కోట్ల మేరకు ఉంటుందని ప్రకటించినప్పటికీ ఏ ఏడాదీ తెలంగాణ రెవిన్యూ వసూళ్ల లక్ష్యాన్ని సాధించలేదని తెలుసుకోవాలి. కేంద్రం పన్నులవాటా, గ్రాంట్స్‌ఇన్ ఎయిడ్ రూపంలో తోడ్పాటు ఎంత పెరిగినప్పటికీ తెలంగాణ రెవిన్యూలోటు కూడా అంచనాలకు వ్యతిరేకంగా పెరిగిపోతోంది. వచ్చే ఆర్థిక సంవత్సరంలో వడ్డీ చెల్లింపుల భారం రూ.22,407 కోట్ల మేరకు పెరిగిందంటేనే రాష్ట్ర ప్రభుత్వం ఎంత అప్పుల ఊబిలో కూరుకుపోయిందో అర్థంచేసుకోవచ్చు. విచిత్రమేమంటే స్వంత డబ్బా కొట్టుకునేందుకు ప్రచారానికి తెలంగాణ సర్కార్ రూ. వేయి కోట్లు కేటాయించింది. గత ఏడాది కంటే ఇది 575 శాతం ఎక్కువ. పేదలకు ఆరోగ్య బీమాను అందించే ఆరోగ్య శ్రీ కంటే ఈ నిధులు ఎక్కువగా ఉన్నాయి. నీటిపారుదల, విద్యుత్ రంగాలకు కేటాయించిన మొత్తాల కంటే అప్పులు, ఉద్యోగుల జీతాలే ఎక్కువుంటాయి. దళిత బంధు లాంటి పథకాలకు ప్రకటించిన మొత్తాలు కూడా కేటాయించలేదు. తెలంగాణలో అమలుచేస్తున్న అనేక పథకాలకు కేంద్రమే నిధులు కేటాయిస్తోంది. తెలంగాణలో కూడా రుణభారం రూ. 3లక్షల కోట్లకు పైగా దాటిపోయింది. 2014-23 మధ్య తెలంగాణకు పన్నురూపంలో కేంద్రం రూ.లక్షా 30వేల కోట్లు కేటాయించింది. తెలంగాణలో రైల్వే మౌలిక సదుపాయాలకోసమే కేంద్రం ఈ ఏడాది రూ.3,048 కోట్లు కేటాయించింది. ఏపీలో మాదిరి తెలంగాణలో కూడా చాలా కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులు తెలంగాణ ప్రభుత్వం సహకరించకపోవడం వల్ల, భూమి కేటాయించడం, మ్యాచింగ్ గ్రాంట్లు సమకూర్చకపోవడం వల్ల ముందుకు సాగడం లేదు. భారీ అవినీతి, దుష్పరిపాలన, వారసత్వపాలన, లక్షల కోట్ల అప్పులు ప్రాంతీయ పార్టీ ప్రభుత్వాల లక్షణాలు. వాటి అసమర్థ పాలనను ప్రశ్నించినందుకు ఆయా పార్టీలు మోదీ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శిస్తున్నాయి. నిజానికి కేంద్రం మార్గదర్శకత్వంలో ఆర్థిక వ్యవస్థను పటిష్ఠం చేసుకుని కలిసికట్టుగా దేశాన్ని అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉన్నది. అయినా ప్రాంతీయ పార్టీల ప్రభుత్వాధినేతలకు వ్యక్తిగత సంపదను పెంచుకోవడంలో ఉన్నంత ఆసక్తి రాష్ట్ర అభివృద్ధిపై ఉండడం లేదు. ఢిల్లీ మద్యం కుంభకోణం ఇందుకు తాజా ఉదాహరణ.

# కాంగ్రెస్ : బీజేపీ రహస్య భాగస్వామి!




భారతీయ జనతా పార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నాటినుంచీ ఆ పార్టీకి ఒక రహస్య మిత్రపక్షం ఉన్నది. అది భారత జాతీయ కాంగ్రెస్. ఈ భాగస్వామ్యం ప్రత్యక్షమైనది కాదు, అంతర్గతమైనది మాత్రమే. బీజేపీ చెప్పిన, చేసిన ప్రతీదాన్నీ కాంగ్రెస్ విమర్శిస్తోంది. కార్యాచరణకు వచ్చేటప్పటికి మౌనంగా బీజేపీని బలపరుస్తోంది. లోక్‌సభ, శాసనసభ ఎన్నికలలో బీజేపీకి వ్యతిరేకంగా కలసికట్టుగా పోరాడేందుకు వివిధ విపక్షాల నాయకులు ప్రయత్నించినప్పుడల్లా కాంగ్రెస్ ఆ ప్రయత్నాలను వమ్ము చేస్తోంది. బహుశా, అనుద్దేశపూర్వకంగానే రెండు రాజకీయ తప్పుల ద్వారా కాంగ్రెస్ పరోక్షంగా బీజేపీకి తోడ్పడుతోంది.

మొదటిది.- ఏదైనా ఒక రాష్ట్రంలో తన ప్రాబల్య స్థానాన్ని ఏ పార్టీ అయినా కైవసం చేసుకుంటే దానిపట్ల కాంగ్రెస్ తీవ్ర విముఖత చూపుతోంది. ఇందుకొక ఉదాహరణ ఆమ్ ఆద్మీ పార్టీ. ఢిల్లీలో ఎనిమిది సంవత్సరాలుగా ఆప్‌ను తన ప్రత్యర్థిగా కాంగ్రెస్ భావిస్తోంది. పంజాబ్‌లో సైతం ఆప్ అధికారానికి వచ్చినప్పటి నుంచీ కాంగ్రెస్ ఆ పార్టీ పట్ల మరింత వ్యతిరేకత వ్యక్తం చేస్తోంది. ఇక రెండో తప్పు ప్రధానమంత్రి పదవిని కాంగ్రెస్ తన జన్మహక్కుగా భావిస్తోంది. ఈ కారణంగానే బీజేపీ వ్యతిరేక కూటమి ఏర్పాటును ప్రతిపాదిస్తున్న ఏ ప్రతిపక్ష నేత పట్ల కాంగ్రెస్ సానుకూల వైఖరి చూపడం లేదు. ప్రధానమంత్రి పదవిపై తన హక్కును సదరు నేత నిరాకరిస్తున్నట్టుగా కాంగ్రెస్ అనుమానిస్తోంది.కాంగ్రెస్ మొదటి తప్పును 2017లో గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలలో చేసింది. ఆ ఎన్నికలలో కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకునేందుకు ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ సంసిద్ధమయ్యారు. మిత్ర పక్షంగా ఉండడానికే కాదు, తనకు కేటాయించిన నియోజకవర్గాలలో తమ పార్టీ అభ్యర్థులను సైతం ఎంపిక చేసే స్వేచ్ఛను కాంగ్రెస్‌కు ఇచ్చేందుకు కేజ్రీవాల్ సిద్ధమయ్యారు. ఆ ఎన్నికలలో బీజేపీకి 99 రాగా, కాంగ్రెస్‌కు 77 సీట్లు వచ్చాయి. కాంగ్రెస్-ఆప్ కలసికట్టుగా పోటీ చేసి ఉంటే బీజేపీని అధికారం నుంచి కూలదోసేందుకు అవసరమైన మెజారిటీని సాధించి ఉండేవి. ఇది జరిగినట్లయితే నరేంద్ర మోదీ- అమిత్ షా రాజకీయ బలం గుజరాత్‌లో మాత్రమే కాకుండా దేశ వ్యాప్తంగా కూడా బలహీనపడేది.బీజేపీకి వ్యతిరేకంగా ఏ ప్రతిపక్ష కూటమి అయినా కాంగ్రెస్ నాయకత్వంలో మాత్రమే ఏర్పడాలని, 2024 సార్వత్రక ఎన్నికలలో విజయం సాధించిన పక్షంలో ప్రధానమంత్రి పదవిని చేపట్టే హక్కు స్వతస్సిద్ధంగా తమ పార్టీకే ఉండితీరాలని కాంగ్రెస్ నాయకులు పదేపదే ప్రకటిస్తున్నారు. ఇది కాంగ్రెస్ రెండో తప్పు. కాంగ్రెస్ మాత్రమే విపక్ష కూటమికి నాయకత్వం వహించాలని, ప్రధానమంత్రి పదవి తమ పార్టీకే దక్కాలనే ఉబలాటం తమకు లేదనే విషయాన్ని సోనియా గాంధీ, రాహుల్ గాంధీ స్పష్టంగా ప్రకటించడం లేదు. ఈ విషయమై ఇరువురూ మౌనం వహిస్తున్నారు. ఆ మౌనాన్ని బీజేపీ అధికార ప్రతినిధులు తమ పార్టీకి అనుకూలంగా ఉపయోగించుకుంటున్నారు. ఏ విపక్ష నేత అయినా ప్రతిపక్షాల ఐక్యత గురించి మాట్లాడితే ఆ నాయకుడు ప్రధానమంత్రి పదవిని ఆకాంక్షిస్తున్నాడని బీజేపీ శ్రేణులు ఆరోపిస్తున్నాయి. దీంతో కాంగ్రెస్ వర్గాలు ఆ ప్రతిపక్ష నేత ఉద్దేశాలను శంకిస్తున్నాయి. 2019 సార్వత్రక ఎన్నికలలో బీజేపీ విజయం, ప్రతిపక్షాల మధ్య అనైక్యత వల్లే సాధ్యమయిందన్న సత్యాన్ని కాంగ్రెస్ అర్థం చేసుకుందా? లేదు. కాంగ్రెస్ చొరవతో ప్రతిపక్షాల సమావేశాలు తరచు జరుగుతున్నాయి. అయినప్పటికీ భావి సంకీర్ణ ప్రభుత్వానికి ఎవరు నాయకత్వం వహించాలన్న ప్రశ్నకు సమాధానం లభించడం లేదు.రాహుల్ గాంధీ ఇటీవల తన స్ఫూర్తిదాయక భారత్ జోడో యాత్రలో రాజకీయ ఎత్తుగడలు, వ్యూహాల గురించి చర్చించేందుకు తిరస్కరించారు. ప్రజాసమస్యల గురించి మాత్రమే మాట్లాడారు. ప్రజల అభిప్రాయాలను విన్నారు. తద్వారా బీజేపీకి వ్యతిరేకంగా ప్రతిపక్షాల సమైక్యతకు అవసరమైన ఒక విధాన వేదికను సృష్టించడంలో ఆయన సఫలమయ్యారు. అయినప్పటికీ 2024 సార్వత్రక ఎన్నికలలో విజయం సాధించి, అధికారానికి వచ్చే సంకీర్ణానికి సారథ్యం వహించేదెవరు అన్న ప్రశ్నకు సమాధానం లభించలేదు. ఎన్నికల అనంతరం మాత్రమే ఆ ప్రశ్న తలెత్తడానికి ఆస్కారమున్నదని మాత్రమే దీని అర్థం. ప్రతిపాదిత కూటమి బీజేపీని ఓడించగలిగితేనే కొత్త ప్రభుత్వ సారథి ఎవరని ఆలోచించవలసి ఉంటుంది. అప్పటివరకు అది ఊహాగానమే అన్నమాట.ప్రతిపాదిత ప్రతిపక్ష కూటమి నాయకత్వ బాధ్యతలు తనకే ఇవ్వాలనే డిమాండ్‌ను కాంగ్రెస్ త్యజించి, ఓటర్ల తీర్పు వచ్చే వరకు వేచివుంటానని రాయ్‌పూర్ ప్లీనరీలో కాంగ్రెస్ ప్రకటించి ఉండాల్సింది. 2019 సార్వత్రక ఎన్నికలలో కాంగ్రెస్‌కు 19.46 శాతం ఓట్లు వచ్చాయి. ఆ తరువాత స్థానంలో ఉన్న తృణమూల్ కాంగ్రెస్‌కు 4.06 శాతం ఓట్లు మాత్రమే వచ్చాయి. కనుక తదుపరి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశం కాంగ్రెస్‌కు మాత్రమే ఉంటుంది. 2024లో బీజేపీని ఓడించేందుకు అన్ని రాజకీయ పక్షాలతోను లేదా భావసారూప్యత గల పార్టీలతోనూ కలిసి పనిచేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని రాయపూర్ ప్లీనరీలో కాంగ్రెస్ ప్రకటించి ఉన్నట్లయితే విపక్షాల ఐక్యతకు సానుకూల పరిస్థితులు మరింతగా నెలకొని వుండేవి. కానీ అలా జరగలేదు. 'సమానుల మధ్య ప్రథముడు' స్థానం తనకే దక్కాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. సోనియా గాంధీ తన ఉపన్యాసంలో దేశానికి స్వాతంత్ర్యం సాధించింది కాంగ్రెస్ పార్టీయేనని, రాజ్యాంగాన్ని సంరక్షించే బాధ్యత తమపైనే ఉందని ఉద్ఘాటించారు. అయితే లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్ ఓట్ల శాతం 2009లో 29 శాతం నుంచి 2019లో 19 శాతానికి పడిపోగా బీజేపీ ఓట్ల శాతం అదే కాలంలో 18.8 నుంచి 37 శాతానికి పెరిగింది. ఈ నేపథ్యంలో భారత ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే బాధ్యతను తాము ఎలా నిర్వర్తించనున్నదీ ఆమె చెప్పనేలేదు. సోనియా తన ప్రసంగంలో 'ప్రతిపక్షం' అన్న మాటను ఒక్కసారి కూడా ప్రస్తావించలేదు. కొత్త అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తన అధ్యక్షోపన్యాసంలో సంకీర్ణ పాలనకు 'యూపీఏ నమూనా' ఆదర్శప్రాయమైనదని, కాంగ్రెస్‌తో నిమిత్తం లేకుండా 'తృతీయ శక్తి' ఏదైనా ప్రభవిస్తే అది బీజేపీకి మాత్రమే లబ్ధి సమకూరుస్తుందని హెచ్చరించారు. ఈ దృష్ట్యా 'ప్రతిపక్షం' గురించి ప్రస్తావించకపోవడంలో సోనియా ఉద్దేశమేమిటో తేటతెల్లమవుతోంది.మోదీ సర్కార్ ఆధ్వర్యంలోని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సోనియాను 12 గంటల పాటు, రాహుల్ గాంధీని 60 గంటల పాటు ప్రశ్నించింది. తల్లీ తనయులను జైలుకు పంపించేందుకు అవసరమైన సాక్ష్యాధారాలను కనుగొనేందుకు ఈడీ శతథా ప్రయత్నించింది. నరేంద్రమోదీ ఆరు నూరైనా సరే భారత ప్రధానమంత్రిగా కొనసాగేందుకు కృతనిశ్చయంతో ఉన్నారని, 2024లో బీజేపీ విజయం కోసం ఎటువంటి చర్యలకైనా సిద్ధపడ్డారని సోనియా అర్థం చేసుకున్నట్టు లేదు. ప్రధానమంత్రిగా కొనసాగేందుకు నరేంద్రమోదీ ఎందుకు అంత కృతనిశ్చయంతో ఉన్నారన్న విషయాన్ని కూడా కాంగ్రెస్ నాయకులు తరచిచూడడం లేదు. రాబోయే సార్వత్రక ఎన్నికలలో బీజేపీ ఓడిపోయిన పక్షంలో 2002 గుజరాత్ మారణకాండకు సంబంధించి తనపై ఉన్న ఆరోపణలపై మళ్లీ తప్పక విచారణ జరుగుతుందని, శిక్షపడే అవకాశం కూడా ఉందని మోదీ అనుమానం. కనుక ఎట్టి పరిస్థితులలోనూ బీజేపీ ఓడిపోకూడదు. అయితే తమ పాలనపై ప్రజలలో వ్యతిరేకత ప్రబలుతోందని కూడా మోదీ, అమిత్ షాలకు తెలుసు. దీనికితోడు ఆరెస్సెస్ అధినేత మోహన్ భగవత్ ఇటీవలికాలంలో విభిన్న సందర్భాలలో మోదీ ప్రభుత్వం భారతీయ ముస్లింలకు వ్యతిరేకంగా విద్వేషాన్ని వ్యాపింపచేస్తున్నదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వాస్తవాల దృష్ట్యా సంఘ్ పరివార్ హిందూ రాష్ట్ర ఏర్పాటు స్వప్నాన్ని సాకారం చేసేందుకు తోడ్పడడంపైనే బీజేపీకి తన నాయకత్వం కొనసాగడమనేది ఆధారపడి ఉందన్న విషయం నరేంద్ర మోదీకి బాగా తెలుసు. కనుకనే 2024 సార్వత్రక ఎన్నికలలో గెలిచేందుకు ప్రతిపక్షాలలో చీలికలు సృష్టించేందుకు, విపక్ష పార్టీల నాయకులను అవినీతి ఆరోపణలతో అప్రతిష్ఠ పాలు చేసేందుకు మోదీ సంకల్పించుకున్నారు. మోదీ తన మొదటి హయాంలో సిబిఐ, ఎన్‌ఐఏ, ఢిల్లీ పోలీస్‌లను ఉపయోగించుకున్నారు. రెండోసారి అధికారంలోకి వచ్చిన తరువాత మోదీ ప్రభుత్వం ఈడీపై ఆధారపడుతోంది. ప్రతిపక్షాలపై ముమ్మర దాడులకు రంగాన్ని సిద్ధం చేసేందుకే తొలుత 2019లోనే 'మనీ లాండరింగ్ నిరోధక చట్టం' (పిఎమ్‌ఎల్‌ఏ) ఎనిమిది సవరణలు చేశారు. ఆ సవరణలు ఈడీకి అపరిమిత అధికారాలను కల్పించాయి. ఈ చట్టాన్ని ఉపయోగించుకుని ప్రతిపక్ష నాయకులను అవినీతిపరులుగా, పేదలకు వ్యతిరేకులుగా అప్రతిష్ఠ పాలు చేసేందుకు మోదీ సర్కార్ ప్రయత్నిస్తోంది. చట్టబద్ధులుగా ఉండే పౌరులు రాజకీయ నాయకులలో విశ్వాసాన్ని కోల్పోయేలా చేసి, దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను అప్రతిష్ఠ పాలు చేసి, 2024 ఎన్నికల అనంతరం హిందూ రాష్ట్ర రూపేణా నియంతృత్వ పాలన నెలకొల్పేందుకు దారిని సుగమం చేసేందుకు మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ముఖ్యమంత్రులకు వ్యతిరేకంగా గవర్నర్లను ఉసిగొల్పడం, ఎన్నికల సంఘం స్వతంత్ర ప్రతిపత్తిని బలహీన పరచడం మొదలైన చర్యలన్నీ ఆ లక్ష్య సాధన కోసమే. దేశ పరిపాలన నిరంకుశత్వం దిశగా సాగుతోందని ప్రజలకు విస్పష్టంగా చెప్పేందుకు రాయ పూర్ కాంగ్రెస్ ప్లీనరీ ఒక మహదవకాశం కల్పించింది. అయితే కాంగ్రెస్ నాయకు లు దానిని సద్వినియోగపరచుకోలేదు. ఆ సత్యాన్ని ఎలుగెత్తి చాటేందుకు ప్రతిపక్షాలతో కలిసి మరొక అవకాశాన్ని కల్పించుకోవాలి. ఇది తక్షణమే జరగవలసిన పని.

## అబద్ధం

బహుశా
ఇప్పుడు అబద్ధం అర్థం మార్చేసుకుంది
ఎవరూ తమ పిల్లలకు హరిశ్చంద్ర పేరు పెట్టడంలేదు
ఒకప్పుడు కనీసం కనబడేదైనా నిజమనిపించేది
మాటలు, చేతలు, దృశ్యాలు
అన్నింటినీ అబద్ధం కమ్మేసింది
వాడో వాగ్దానాన్ని గాల్లో విసురుతాడు
అది గాల్లో ఉండగానే వెనక్కి లాక్కొని వాడే మింగుతాడు
వీడో నిర్మాణాన్నీ కళ్ళముందు రూపుగడతాడు
కలలే కదా!
ధ్వంసమవ్వడానికి సమయమవసరం లేదు
మనుషుల మధ్య
బంధాలవ్వాల్సిన మాటలు
బాధ్యతలవ్వాల్సిన మాటలు
నమ్మకాలవ్వాల్సిన మాటలు
పలచబడి తేలిపోతున్నాయి
మాట బయటకు రాకుండానే
అక్షరాలు కత్తెర్లకు బలవుతున్నాయి
పదాలు అర్థాలను వలిచేసుకొని
విపరీతార్థాల నగత్వంతో ఊరేగుతున్నాయి




మాటకు పూసిన పైపూత
క్షణాల్లో కరిగిపోయినా
నిజం చెప్పులేసుకోవడం
ఓ జీవితకాలం ఆలస్యమవుతోంది
ముక్కలు ముక్కలుగా అతుకులేసుకున్న దృశ్యాలు
నిజాలమీద నిప్పులు పోసి
చలికాసుకుంటున్నాయి
మేకప్పుల కప్పులతో మూసుకుపోయిన శరీరాలు
ఎవరికీ తమ లోపలి దేహాల్ని చూపడంలేదు
నిజం నీడల్లో సేదదీరాల్సిన నువ్వు
అబద్ధపు గాడ్పులే వాసంత సమీరాలనుకోవడమే
అతి పెద్ద విషాదం
ఎవరినైనా నమ్మించడం పెద్ద విషయమేమీ కాదు
కొనసాగించడమే అత్యంత క్లిష్టతరం
ఒక్కసారి నమ్మకం కోల్పోయాక
కట్టుకున్న అబద్ధపు మేడలన్నీ కుప్పకులాల్సిందే !

- బండ్ల మాధవరావు

# నియంతృత్వం దిశగా ప్రజాస్వామ్యం

**నియంతృత్వం దిశగా వేగంగా అడుగులు:**
లోకసభకు రాష్ట్రాల శాసన సభలకు కలిపి ఒకేసారి ఎన్నికలు జరపాలని ఆలోచన బీజేపీ చాలా కాలం నుంచి చేస్తున్నది. ఇది ఇండియన్ యూనియన్ అనే భావనకు వ్యతిరేకమైనది. శుక్రవారం మార్చి 18వ తేదీ 2023 న పార్లమెంటులో జమిలి ఎన్నికల కోసం న్యా నిపుణులను రాజ్యాంగ నిపుణులను సంప్రదిస్తున్నట్టు న్యాయ శాఖ మంత్రి ప్రకటించారు. ఇండియాలో ఫెడరలిజంగా రాజ్యాంగం లో అనేక ఆర్టికల్స్ లో పొందు పరచ బడింది.

**అడుగంటుతున్న ఫెడరలిజం:**
ఫెడరలిజం ఎవరి పరిధులు ఏమిటి అని స్పష్టంగా చెప్పినప్పటికీ యూనియన్ ప్రభుత్వం రాష్ట్రాల పరిధిలోకి చొచ్చుకొని వస్తున్నది. నీతి ఆయోగ్, నూతన విద్యా విధానం ప్రకటన, గిట్టుబాటు ధరలు, గనులు పరిశ్రమలు లోహాల వెలికి తీత, మొదలుకొని నీటి ప్రాజెక్టులు, విద్యుత్తు, మొదలైన రంగాల్లోకి చొచ్చుకొని వస్తున్నది. "ఇండియా లో ఫెడరలిజం" గ్రంథకర్తగా అమెరికా ఆస్ట్రేలియా యూరప్ దేశాల రాజ్యాంగాల గురించి కాస్త తెలుసుకున్న వాడిగా జమిలి ఎన్నికల పట్ల నా అభిప్రాయాలు అనుభవాలు అవగాహన వేరు. జమిలి ఎన్నికల వల్ల జాతీయ పార్టీలు రాష్ట్రాల్లో కూడా గెలవడం సులభం అని భావన. ప్రాంతీయ పార్టీలకు లోకసభకు పోటీ చేసే అవకాశం తొలగించే ప్రయత్నాలు ఆలోచనలు చాలాకాలం నుంచి బీజేపీ ఆరెస్సెస్ పరివారం లీకులు ఇస్తూ వుంది. జమిలి ఎన్నికలతో ప్రాంతీయ పార్టీలను లేకుండా చేయాలనే ప్రయత్నం కూడా కొనసాగుతున్నది.

**ప్రజాస్వామ్య కొలతల్లో ఇండియా:**
యూరప్ లోని ఒక విశ్వ విద్యాలయం వివిధ దేశాల్లో ప్రజాస్వామ్యం ఎలా వుందో కొన్ని కొలతలతో విశ్లేషించింది. దాని ప్రకారం ప్రపంచంలోని మొదటి పది నియంతృత్వ దేశాల్లో ఒకటిగా ఇండియా పరుగు పెడుతున్నదని నిర్ధారించారు. ఒకే దేశం ఒకే భాష ఒకే పార్టీ ఒకే నాయకుడు దేశమంతటా ఒకే పాలసీ అనేవి కేంద్రీకృత నియంతృత్వానికి నిదర్శనాలు.
భారత దేశం ప్రపంచంలోని మొదటి పది నియంతృత్వ దేశాల్లో ఒకటిగా కొనసాగుతున్నదని కారణాలు ఇలా చెప్పారు. మత స్వేచ్ఛపట్టికలో అట్టడుగుకు చేరుకున్నది. పౌరహక్కులు, వాక్ స్వాతంత్ర్యం ఎన్నికల ప్రజాస్వామ్యం, బలమైన రాజ్యాంగసంస్థలు,వంటిఅనేక విషయాల్లో వెనుక బడింది. లిబరల్ డెమాక్రసీలో భారత్ కు 97వ స్థానం. ఎలక్ట్రోలర్ డెమాక్రసీ లో 108 వ స్థానం.సమానత్వంలో 123 వ స్థానం. స్వీడన్‌కు చెందిన యూనివర్సిటీ ఆఫ్ గోతెన్‌బర్గ్ పరిశోధకులు ప్రతి ఏటా ఈ నివేదికను రూపొందిస్తారు. ఆ నివేదికలో ప్రపంచవ్యాప్తంగా 2022 నాటికి 72 శాతం మంది అనగా 570 కోట్ల మంది నియంతృత్వ దేశాల్లో నివసిస్తున్నారు. కేవలం 13 శాతం ప్రజలు స్వేచ్ఛాయుత ప్రజాస్వామ్యదేశాల్లో జీవిస్తున్నారు. కోవిడ్ పేరుతో అనేక దేశాలు నియంతృత్వ చర్యలకు పూనుకుని కొత్త చట్టాలు చేసి అణచివేస్తున్నాయి. ఈ నివేదిక వెలువడిన కొద్ది రోజుల్లోనే స్విడన్ పక్క దేశమైన ప్రపంచంలో ప్రజాస్వామ్యానికి పేరెన్నిక గన్న నార్వే దేశం నుండి ఈ సారి నోబుల్ శాంతి బహుమతి పరిశీలనలో నరేంద్ర మోడీ పేరుందని వార్త వెలువడడం విశేషం. బిజేపీ ప్రభుత్వం ఎంత వేగంగా కదులుతున్నదో తనకనుకూల వార్తలను ఎలా సృష్టిస్తుందో ఇదొక నిదర్శనం.

**సమాచార వ్యవస్థల తీరు**
ఢిల్లీలో మద్యం విషయంలో వారానికి ఐదు రోజులు డ్రై డేస్ అంటే వారానికి రెండు రోజులే తెరిచి వుంచుతారు. దేశమంతటా ఇది అమలు చేస్తే బాగుంటుంది.అట్లే పత్రికలు టీవీలు రేడియోలు యూ ట్యూబ్ ప్రసారాలు వారానికి ఒక రోజు రాజకీయ వార్తలు లేకుండా (వారానికి ఒక రోజు పొలిటికల్ డ్రై డే గా ) ప్రచురిస్తే చాలా బాగుంటుంది. కనీసం వారానికి ఒక రోజైనా పూర్తిగా ప్రజలకు కేటాయించడం అవసరం. అపుడు ప్రజలు ప్రశాంతంగా ఆలోచించుకుంటారు.



**రాష్ట్రాలకు కేంద్రానికి ఒకేసారి ఎన్నికలు నియంతృత్వానికి దారి:**
ఈ నేపథ్యంలో అనేక విషయాలు గమనించాలి. నియంతృత్వం వేగవంతమవుతున్న పది దేశాల్లో ఇండియా ఒకటి అనే వార్త చిన్న దిన పత్రికలు ప్రముఖంగా ప్రచురించాయి. పెద్ద పత్రికలలో ఆ వార్తే లేదు. లోక్‌సభ శాసనసభలకు ఒకేసారి జమిలి ఎన్నికల కోసం రాజ్యాంగం సవరించే ఆలోచన సాగుతున్నది అని కేంద్ర మంత్రి పార్లమెంటులో చేసిన ప్రకటన దేశ రాజకీయాల్లో నియంతృత్వాన్ని పకడ్బందీగా అమలు చేసే మరో ప్రక్రియ. ఇంత ప్రాధాన్యత గల వార్తను తక్కువ సర్కులేషన్ గల పత్రిక లీడ్‌గా వేసింది. మిగతా పెద్ద పత్రికల్లో దీని ప్రాముఖ్యతనే గుర్తించ లేదు. ఈ చైతన్యం రాహిత్యస్థితి ఊసుకోలు ముచ్చట్లకు దుమ్మెత్తి పోసుకోవడాలకు పెద్దపీట వేస్తున్న దుస్థితిని పెద్ద పత్రికలు మార్చుకోవాల్సి ఉన్నది. కనీసం ఆకాశవాణి వార్తలు స్థాయిలోనైనా ప్రధాన వార్తలను పత్రికలు పట్టించుకోవడం అవసరం. రాష్ట్రాలకు కేంద్రానికి ఒకేసారి ఎన్నికలు నియంతృత్వానికి దారి.

**ఇతర దేశాల అనుభవాలు:**
ఎంత గట్టిగా బిగిస్తే అంత వేగంగా ఎదురు తిరుగుతారు. 1985లో రష్యా 15 దేశాలుగా విడిపోతుందని ఎవరూ ఊహించలేదు. 1947 లో ఇండియా మూడు ముక్కలవుతుందని 1935లో ఎవరూ ఊహించలేదు. మతం అందరిని కలిపి వుంచలేదు. ముస్లిం దేశాల మతం వారిని ఒక దేశంగా కలిపి వుంచలేక పోయింది. యూరప్ దేశాలను క్రైస్తవ మతం కలిపి వుంచలేక పోయింది. భారతీయ హిందూ మత జీవన విధానం అందరినీ కలిపి వుంచలేదు. అంతెందుకు ఒకే ప్రాంతంలోని ఒక భాషలోని కులాలనే మతం కలిపి వుంచలేకపోతున్నది. ఇక మతం పేరిట దేశాన్ని కలిపి వుంచడం ఎలా సాధ్యం. ప్రజాస్వామ్యం స్వేచ్ఛలు ఫెడరలిజం సక్రమ అమలు మాత్రమే మనుషులను ప్రాంతాలను రాష్ట్రాలను సామాజిక వర్గాలను కలిపి ఉంచగలదు.

**ఎన్నికల ప్రక్రియ :**
అమెరికాలో ఏ సాంకేతిక అభివృద్ధి సమాచార వ్యవస్థలు లేని కాలంలో నాలుగేళ్లకోసారి ఎన్నికలు నిర్ణయించుకున్నారు. అధ్యక్షుడు రెండుసార్ల కన్న మించి ఉండడానికి వీల్లేదని చట్టాలు చేసుకున్నారు. అన్నీ తెలిసి ఇండియా రాజ్యాంగంలో ఇది ఎందుకు పొందుపరచలేదో అర్థంకాదు. ఇప్పటికైనా నాలుగేళ్ల కోసారి ఎన్నికలు, రెండుసార్లకుమించి ప్రధాని, ముఖ్యమంత్రి ఉండకూడదు అని రాజ్యాంగంలో చేర్చుకోవాలి. రాష్ట్రాలకు మూడేళ్లకోసారి, జిల్లా పరిషత్ గ్రామపంచాయతీ వంటి సంస్థలకు రెండేళ్లకోసారి ఎన్నికలు నిర్వహించాలి. ఆస్ట్రేలియాలో కేంద్రానికి నాలుగేళ్లకోసారి, రాష్ట్రాలకు, స్థానిక సంస్థలకు మూడేళ్లకోసారి ఎన్నికలు అని విన్నాను. రాజ్యసభను రద్దు చేయడం వీలుకాదు. అలాగే రాష్ట్రాల శాసన పరిషత్తులను రద్దు చేయకుండా రాజ్యాంగంలో చేర్చుకోవాలి.
ప్రపంచ దేశాల్లో ఇంగ్లాండు, రష్యా, చైనా, అమెరికా, ఆస్ట్రేలియా దేశాల ప్రజా ప్రతినిధ్యం నిష్పత్తి ప్రకారం చూసినపుడు లోకసభ సభ్యులు 2650 మంది, రాజ్యసభలో వెయ్యి మంది, రాష్ట్ర అసెంబ్లీలలో మూడు రెట్లుండాలి. అలాగే ఓబీసీలకు, మహిళలకు 40-50 శాతం ప్రాతినిధ్యం కల్పించే విధంగా రాజ్యాంగంలో చేర్చుకోవాలి.

**ప్రజాస్వామ్యం పిడికెడు మంది చేతుల్లోకి:**
ప్రజల ప్రజాస్వామ్యం పిడికెడు మంది చేతుల్లోకి వెళ్లిపోతున్నది. భారత రాజ్యాంగం ప్రకారం పార్లమెంటు సర్వోన్నతమైనది. ఇది పైకి కనపడే విషయం. రాజ్యాంగంలోని 32వ ఆర్టికల్ ద్వారా సుప్రీం కోర్టు అంతిమంగా తుది నిర్ణయాధికారం కలిగి ఉంటుంది ప్రజల ప్రాథమిక హక్కులు 32 ఆర్టికల్ రక్షణ కల్పిస్తుంది. ప్రజల ప్రాథమిక హక్కులను రాజ్యాంగంను రక్షించే బాధ్యతను 32 ఆర్టికల్ సుప్రీం కోర్టుకు అప్పగించింది. పార్లమెంటు, శాసనసభలు చేసే చట్టాలను చర్యలను హైకోర్టు సుప్రీం కోర్టు సమీక్షిస్తాయి. తీర్పులు ఇస్తాయి. ప్రభుత్వాలను ఆదేశిస్తాయి.

**న్యాయస్థానాల్లో అన్ని సామాజిక వర్గాల ప్రాతినిధ్యం ఎందుకు?!**
అంబేద్కర్ 32 ఆర్టికల్‌ను రాజ్యాంగం యొక్క ఆత్మ అన్నాడు. 32 ఆర్టికల్‌తో సుప్రీం కోర్టు పార్లమెంటుకన్నా అత్యున్నత అధికారాలు ఇవ్వబడ్డాయి. అందువల్ల వివిధ ప్రజలు సామాజిక వర్గాలు ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహించే రాజ్యాంగాన్ని రక్షించే బాధ్యత కనుక సుప్రింకోర్టులో అన్ని సామాజిక వర్గాల ప్రాంతాల ప్రాతినిధ్యం రాజ్యసభలోవలె కల్పించాలి. అలా సుప్రీం కోర్టులో ప్రాంతాల వారీగా సామాజిక వర్గాల వారీగా రిజర్వేషన్లను అమలు పరచాలి. అపుడే రాజ్యాంగ పరిషత్ వంటి ఉన్నతస్థాయి పర్యవేక్షణ కొనసాగుతుంది. ప్రస్తుతం అందుకు భిన్నంగా కొనసాగుతున్నది. సుప్రీం కోర్టు కాకుండా ప్రజల ప్రాథమిక హక్కుల రక్షణకు, రాష్ట్రాల హక్కుల రక్షణకు ఇతర వ్యవస్థలు ఇతర దేశాల్లో ఏమైనా ఉన్నాయేమో పరిశీలించడం అవసరం. కోర్టులు కొట్టేసిన కొద్దీ 285 పైగా కేంద్ర, రాష్ట్ర చట్టాలను పార్లమెంటు రాజ్యాంగం 9వ షెడ్యూల్లో చేర్చాల్సి వచ్చింది. 9వ షెడ్యూల్ కూడా మా పరిధిలోకి తీసుకుంటాం అని సుప్రీంకోర్టు వెల్లడించింది. ఇలా కోట్లాది ప్రజల హక్కులు భారత రాజ్యాంగం పాతిక మంది సుప్రీం కోర్టు న్యాయమూర్తుల వశమైపోయాయి. సుప్రింకోర్టు న్యాయమూర్తులు అంతదాక ఏకపక్షంగా వాదించిన అడ్వకేట్లే. న్యామూర్తుల నియామకం ఐఏఎస్ వంటి పరీక్షలతో ఎంపిక చేయడం అవసరం. యాభయి శాతం రిజర్వేషన్లు సరిగా అమలు జరుపుటకు ప్రత్యేక పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ల ఏర్పాటు అవసరం. సుప్రీం కోర్టు న్యాయమూర్తుల సంఖ్య పెంచి వారి ఎంపికను రాజ్యసభవలె రూపొందించి రిజర్వేషన్లు అమలు చేయడం అవసరం. రాష్ట్రాలకు, కేంద్రానికి విడివిడిగా ఎన్నికలు జరపడం, ఫెడరలిజం ఆచరించడం అన్ని రంగాల్లో 50 శాతం రిజర్వేషన్లు అమలు జరపడం చట్టసభల్లో పైన చెప్పినవిధంగా సీట్లు పెంచడం, రిజర్వేషన్లు కల్పించడం ద్వారానే నియంతృత్వాన్ని నిరోధించవచ్చు. బహుళ పార్టీ వ్యవస్థ బలంగా కొనసాగినప్పుడే ప్రజాస్వామ్యం మనగలుగుతుంది. భిన్న భాషల, సంస్కృతుల, భిన్న ప్రాంతాల భారతదేశంలో బలమైన ఏక పార్టీ వ్యవస్థ నియంతృత్వానికి దారి తీస్తుంది. బహుళ పార్టీలు, ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్నప్పుడు మాత్రమే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది అని మరిచిపోరాదు.

**బి ఎస్ రాములు**
**బీసీ కమిషన్ మాజీ చైర్మన్**
**8331966987**

## సిపిఎం ప్రజా చైతన్య యాత్రను విజయవంతం చెయ్యండి




శంకరపట్నం మార్చి21ప్రజపాలన రిపోర్టర్ :కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 26న కరీంనగర్ జిల్లాలో జరిగే సిపిఎం ప్రజా చైతన్య యాత్రను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వెల్మరెడ్డి రాజిరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం శంకరపట్నం మండల కేంద్రంలో ప్రజా చైతన్య యాత్ర పోస్టర్ నుఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వెల్మరెడ్డి రాజిరెడ్డి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని ఆయన అన్నారు. భారతదేశానికి స్వాతంత్రం రాకముందే కార్మికులు అనేక పోరాటాలు నిర్వహించి కార్మిక చట్టాలను తీసుకొచ్చారని ఈరోజు 39 చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్ లను చేసిందన్నారు.ఈ విధానం వలన భారతదేశంలో ఉన్న ప్రజల సంపదను దోచి అదాని, అంబానిలకు కట్టబెడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.400 రూపాయలు ఉన్న గ్యాస్ ధరను ఇప్పుడు1200 లకు పెంచి ప్రజల పైన భారం వేస్తున్నారని,డీజిల్ పెట్రోల్ ధరలను జిఎస్టి చేయాలని ఆయన సూచించారు.బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తున్న వారిపై ఈడీ సీబీఐ లను ఉపయోగించి అక్రమ కేసులు బనయిస్తున్నారని బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ సిపిఎం రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లో ప్రజా చైతన్య యాత్రలు నిర్వహిస్తుందని అందులో భాగంగానే ఉత్తర తెలంగాణలో 23న ప్రారంభమైన ప్రజా చైతన్య యాత్ర అసిఫాబాద్, ఆదిలాబాద్,పెద్దపల్లి, జగిత్యాల, సిరిసిల్ల జిల్లాల మీదుగా 26వ తేదీన కరీంనగర్ చేరుకుంటుందని గీతా భవన్ చౌరస్తా వద్ద మధ్యాహ్నం 12 గంటలకు సభ,అనంతరం రోడ్ షో కోతిరాంపూర్ లోని అన్నమనేని గార్డెన్ లో బహిరంగ సభ ఉంటుందని ఈ ప్రజా చైతన్య యాత్రలో ప్రజా సంఘాలు మేధావులు ప్రజలు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎడ్ల రమేష్,నాయకులు ఎస్ డి బాబా, ట్రాలీ యూనియన్ మండల అధ్యక్షుడు వంగ బిక్షపతి, శ్రీనివాస్, క్రాంతి కుమార్, శ్రీకాంత్,మురళి, అంజి, రాజు, ఈశ్వర్త దితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలి

### వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి



వికారాబాద్ బ్యూరో 21 మార్చి ప్రజాపాలన : ప్రగతిలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ పనులను వేగవంతంగా చేపట్టి వచ్చే మూడు వారాలలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత అధికారులకు ఆదేశించారు. మంగళవారం డబుల్ బెడ్ రూమ్ పనుల పురోగతిపై జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, వికారాబాద్,తాండూర్ ఆర్డీవోలు, సంబంధిత మండలాల తాసిల్దార్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పురోగతిలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ పనుల ప్రక్రియ పూర్తి చేసి, లబ్ధిదారుల ఎంపికను స్థానిక శాసనసభ్యుల సహకారంతో పారదర్శకంగా, ఎలాంటి తప్పులు జరగకుండా తహసిల్దార్లు చేపట్టాలన్నారు. జిల్లాలోని దారుర్ మండలంలో -120, మర్పల్లిలో - 120, యాలాల మండలం కోకట్ లో 180, తాండూర్ పట్టణంలో 401, పరిగిలో - 180, కొడంగల్ - 48, చౌడపూర్ మండలంలోని అడవి వెంకటపూర్ లో - 30 చిన్న చిన్న పనులు తప్ప అన్ని హంగులతో పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. మిగిలి ఉన్న నీటి సౌకర్యం, విద్యుత్తు పనులను వెంటనే పూర్తి చేసి లబ్ధిదారులకు అందించేందుకు సిద్ధం చేయాలని సూచించారు. లబ్ధిదారుల ఎంపికలో భాగంగా స్థానిక ప్రజా ప్రతినిధుల సమక్షంలో గ్రామ సభలు నిర్వహించి కొత్తగా దరఖాస్తులను స్వీకరించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టాలన్నారు. గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులను స్వీకరించి సంబంధితులకు రశీదులు అందజేయాలని అన్నారు. డబల్ బెడ్ రూమ్ కొరకు లబ్ధిదారుల నుండి దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు సంబంధిత మండలాలలోని ప్రచార మాధ్యమాల ద్వారా ప్రచారం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. స్థానిక శాసన సభ్యులు, ఆర్ డి ఓ లతో సంప్రదించి వచ్చే సోమవారం నుండి వారం రోజుల పాటు దరఖాస్తుల స్వీకరణ, మరో వారం రోజులలో విచారణ గావించి తుది జాబితా రూపొందించుటకు అట్టి నివేదికలను ఆర్డిఓ ల ద్వారా జిల్లా అదనపు కలెక్టర్ కు పంపాలని సూచించారు. ఎంపికలో భాగంగా ముందుగా కచ్చా గృహాలలో ( సాధారణ ) ఉండే అతి పేదవారికి ప్రాధాన్యతను ఇచ్చి, మిగతా వారికి దరఖాస్తులు ఎక్కువగా వచ్చినట్లయితే లాటరీ పద్ధతిలో ఎంపికను చేపట్టాలన్నారు. తహసీల్దార్లు ఎంపిక ప్రక్రియలో భాగంగా ఎలాంటి తప్పులు జరగకుండా పూర్తి బాధ్యతతో పనిచేయాలని సూచించారు. మున్సిపల్ పరిధిలో ప్రజల నుండి దరఖాస్తుల సేకరణ కొరకు ఒకే దగ్గర నుండి చేపట్టకుండా వేరు వేరుగా కౌంటర్లు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా దరఖాస్తులను స్వీకరించాలన్నారు. ఇట్టి ప్రక్రియ మూడు వారాలలో పూర్తి చేయాలని అన్నారు. అన్ని మండల కేంద్రాలలో ప్రజావాణి కార్యక్రమాన్ని పక్కగా నిర్వహించి ప్రజలకు నమ్మకం కల్పించాలని కలెక్టర్ అన్నారు. చిన్న చిన్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించినట్లయితే ప్రజలు జిల్లా కేంద్రం వరకు రావలసిన అవసరం ఉండదన్నారు. ప్రజలు మండలాలు దాటి జిల్లా కేంద్రం వరకు రాకుండా తహసీల్దార్లు బాగా పనిచేసి ప్రజల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని సూచించారు. మీసేవ కేంద్రాలను సక్రమంగా వినియోగించుకొని రైతులకు సహకరించి వారికి పాస్ బుక్కులు, రైతు బందు అందే విధంగా చూడాలన్నారు. ధరణి విషయంలో ప్రజలకు అవగాహన కల్పించి, ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించి నట్లయితే ప్రజలకు నమ్మకం కలుగుతుందన్నారు. దాదాపు అన్ని ధరణి సమస్యలు మండల పరిధిలోనే పరిష్కారం కావాలని అన్నారు. గ్రామాలలో వీఆర్ఏలు ప్రతి ఒక్కరు పనిచేయాల్సిందేనని, పని చేయని వీఆర్ఏలకు జీతాలు చెల్లించడం జరగరాదన్నారు. పనిచేసే వారికి, అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న వారికి ఎట్టి పరిస్థితులలో జీతాలు ఆపకూడదన్నారు. ఇందులో పూర్తి బాధ్యత తహసీల్దార్లదే అని సూచించారు.

## పారిశుద్ధ్య కార్మికులకు సరుకులు వితరణ



ఘట్కేసర్ ప్రజా పాలన ప్రతినిధి ఘట్కేసర్ మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికుల కు ఒక సంవత్సరనికి సరిపడా సబ్బులు, నూనె, చెప్పులు, బట్టలు, టవల్, అందజేసిన ఘట్కేసర్ మున్సిపల్ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ వైస్ ఛైర్మన్ లిపలుగుల మాధవ రెడ్డి ఈ సందర్భంగా ఛైర్పర్సన్ లిముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ కరోనా వైరస్ వ్యాప్తి చెందకుండా పారిశుద్ధ్య కార్మికులు అందించిన సేవలు ప్రశంసనీయమైనవని తెలియపరుస్తూ పారిశుద్ధ్య కార్మికులు రోడ్లను, మురికి నీటి కాలువలను ప్రతీరోజు శుభ్రం చేయడంతో పాటు ఇంటింటా బ్లీచింగ్ పౌడర్, శానిటేషన్ పనులను చేస్తున్నారు . కరోనా వైరస్‌కు భయపడకుండా అనునిత్యం వారి సేవలు అందించారని పట్టణ పరిశుభ్రతకు పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని గుర్తు చేసుకుంటూ మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు యూనిఫాం పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కరోనా సమయంలోను తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజా ఆరోగ్యం కోసం కార్మికులు సేవలు అందించారన్నారు. అనంతరం కార్మికులకు టవల్స్, యూనిఫాం పంపిణీ చేశారు. కార్మికులు రేయింబవళ్ళు కష్టపడుతూ అపరిశుభ్రత లేకుండా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు అని తెలిపారు. సామాజిక బాధ్యతగా కార్మికులు ప్రజల్లో పరిశుభ్రత పట్ల చైతన్యం తెస్తున్నారని అభినందించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్ రెడ్డి , నస్రీన్ సుల్తానా , మునిసిపల్ మేనేజర్ అంజి రెడ్డి , ఘట్కేసర్ మునిసిపాలిటీ బ్రాండ్ అంబాసిడర్ సిరాజ్ , మునిసిపల్ అధికారులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## వేలం వేయనున్నన్న ప్రభుత్వ భూములు

ఇబ్రహీంపట్నం మార్చి తేదీ 21 ప్రజాపాలన ప్రతినిధి:ఈ-వేలం వేయనున్న ప్రభుత్వ భూములను జిల్లా కలెక్టర్ హరీష్ మంగళవారం పరిశీలించారు. సరూర్ నగర్, రాజేంద్రనగర్ డివిజన్ల పరిధిలోని బాలాపూర్, సరూర్ నగర్, రాజేంద్రనగర్, గండిపేట్ మండలాల్లో గల ప్రభుత్వ భూములను క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. ఈ భూములకు సంబంధించిన వివరాల గురించి అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. కలెక్టర్ వెంట ఆర్డీఓలు చంద్రకళ, సూరజ్, తహసీల్దార్లు జయశ్రీ, రాజశేఖర్, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

## కేశవపట్నంలో ఓపెన్ జిమ్ ఏర్పాటులో అలసత్వం



శంకరపట్నం మార్చి21 ప్రజాపాలన రిపోర్టర్:కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలోని కేశవపట్నం గ్రామంలో గత కొద్ది రోజుల క్రితం మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చేతుల మీదుగా ఓపెన్ జిమ్ ఏర్పాటు కొరకు భూమి పూజ నిర్వహించారు. ప్రతిరోజు ఉదయం మార్నింగ్ వాక్ చేసే యువకులకు మిగతా వ్యాయామాలు చేసుకోవడానికి సరైన సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామ యువకులు తెలియజేశారు. ఓపెన్ జిమ్ ఏర్పాటు కోసం భూమి పూజ జరిగినప్పటికీ అది కార్యరూపం దాల్చలేదని, స్థానిక ప్రజా ప్రతినిధులే ఓపెన్ జిమ్ ఏర్పాటులో అలసత్వం వహిస్తున్నారని వారు ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు త్వరితగతిన ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని యువకులు కోరుతున్నారు.

## ఉగాది పండగ శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ హరీష్



ఇబ్రహీంపట్నం మార్చి తేదీ 21 ప్రజాపాలన ప్రతినిధి: ఉగాది పర్వదినమును పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా ప్రజలకు కలెక్టర్ హరీష్ శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీ శ్రీ శోభకృత్ నామ సంవత్సరంలో జిల్లా ప్రజలందరికి శుభాలు చేకూరాలని ఆకాంక్షించారు. తెలుగు నామాది నూతన సంవత్సరం ప్రజలందరి జీవితాల్లో ఆనందోత్సాహాలు నింపాలని అభిలషించారు. ఇంటిల్లిపాది ఆనందోత్సాహాలతో ఉగాది పండగను జరుపుకోవాలని, ప్రజలు సుఖః సంతోషాలు, ఆనందోత్సాహాలతో జీవించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

## వాహనదారులు అన్ని రకాల ధ్రువపత్రాలు కలిగి ఉండాలి



జన్నారం, మార్చ్ 21, ప్రజాపాలన: వాహనదారులు వాహనం నడిపే సమయంలో అన్ని రకాల ధ్రువపత్రాలు కలిగి ఉండాలని స్పెషల్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రత్యూష అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో తెలంగాణ తల్లి విగ్రహం సమీపంలో వాహనాలను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు సరైన పత్రాలు ట్రాక్టర్ డ్రైవర్ వద్ద లేని కారణంగా ట్రాక్టర్ ను అదుపులోకి తీసుకొని స్థానిక పోలీస్ స్టేషన్లో అప్పగించారు. వాహనదారులు తప్పనిసరిగా సరైన పత్రాలు కలిగి ఉండాలన్నారు. మండలంలోని వాహనం ఉన్న ప్రతి వాహనదారుడు 18 సంవత్సరాల నుండి ఉన్న వారు వాహనం నడపాలన్నారు. వీలర్ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. ప్రతి వాహనదారుడు ఇన్సూరెన్స్ ఆర్ సి ఇతర అన్ని పత్రాలు కలిగి ఉండాలన్నారు. వాహనదారుడు వాహనం నడిపే సమయంలో రోడ్డు భద్రత నియమాలను పాటించాలన్నారు. అతివేగంగా వాహనం నడపకూడదని ఆయన కోరారు. వాహనదారుడు రోడ్డు నిబంధనలు పాటించాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీసులు, వాహనదారులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులకు ప్రొసీడింగ్ అందజేత



ఇబ్రహీంపట్నం మార్చి తేదీ 21 ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండల కేంద్రంలో ఎం,నరసింహ్మా ఇంటి నుండి రావుల మల్లయ్య ఇంటి వరకు సిసి రోడ్డు పనులకు జిల్లా పరిషత్ నిధుల నుండి రెండు లక్షల రూపాయల ప్రొసీడింగ్స్ ను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి సమక్షంలో మంచాల మండల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రావుల శ్రీనివాస్ గారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు వాజిద్ భాయ్, నాయకులు తౌఫిక్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజవర్గ ప్రజలకు శోభకృత్ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు



ఇబ్రహీంపట్నం మార్చి తేదీ 21 ప్రజాపాలన ప్రతినిధి ఇబ్రహీంపట్న అసెంబ్లీ నియోజకవర్గ ప్రజలందరికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువనాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి శోభకృత్ నామ సంవత్సర ఉగాది. పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈపర్వదినాన మీకు, మీకుటుంబ సభ్యులకు సుఖ శాంతులతో, ఆయురారోగ్యాలతో, అదృష్టం కలగాలని. ఈషడ్రుచుల ఉగాది పండుగ అన్ని వర్గాల ప్రజలకు ఎనలేని ఆనందం, ఐశ్వర్యం తీసుకురావాలని ఆభగవంతున్ని మనస్పూర్తిగా కోరుకుంటున్నట్లుగా బంటి తెలిపారు.

# మమ్మదాన్ పల్లి గ్రామ అభివృద్ధే లక్ష్యం

**15 లక్షల ఎన్ఆర్ఈజిఎస్ నిధులతో సిసి రోడ్లు నిర్మాణం**

**సర్పంచ్ ఎన్కేపల్లి పద్మమ్మ శ్రీనివాన్ ముదిరాజ్**



వికారాబాద్ బ్యూరో 21 మార్చి ప్రజాపాలన : మమ్మదాన్ పల్లి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరచుటకు అహర్నిశలు కృషి చేస్తానని గ్రామ సర్పంచ్ ఎంకేపల్లి పద్మమ్మ శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. గ్రామ అంతర్గతంగా సిసి రోడ్ల నిర్మాణాలను చేపడుతున్నామని స్పష్టం చేశారు. మంగళవారం నవాబుపేట మండల పరిధిలోని మమదాన్ పల్లి లో సిసి రోడ్ల నిర్మాణం పనులు జోరుగా కొనసాగుతున్నాయి. 15 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సిసి రోడ్ల నిర్మాణం పనులు చేపడుతున్నామని వివరించారు. ఒక లక్ష రూపాయలకు 26 మీటర్ల చొప్పున 15 లక్షల రూపాయలకు 390 మీటర్లకు పైగా సిసి రోడ్లు నిర్మాణాలు కొనసాగుతాయని చెప్పారు. జుంజురు చంద్రయ్య ఇంటి నుండి బెక్క పెంటయ్య ఇంటి వరకు, పులుగు రాములు ఇంటి నుండి దుబ్బ అంజయ్య ఇంటి వరకు, కొత్త పర్మయ్య ఇంటి నుండి పత్తేపురం నిరంజన్ ఇంటి వరకు, మేకల అంజన్న ఇంటి నుండి కెరల్లి అంజయ్య ఇంటి వరకు, జుంజురు వెంకటయ్య ఇంటి నుండి జుంజురు గోపాల్ ఇంటి వరకు, పడి గుమ్మల నరసింహులు ఇంటి నుండి జుంజురు బాలయ్య ఇంటి వరకు, తుల్జా భవాని ఇంటి నుండి బాలయ్య ఇంటి వరకు, గాలి అనసూయ ఇంటి నుండి గాలి సంగమ్మ ఇంటి వరకు, బోయిని రాములు ఇంటి నుండి వెల్చాల్ మల్కయ్య ఇంటి వరకు, కొత్త గడి అనంతయ్య ఇంటి నుండి కొత్తగడి అంజయ్య ఇంటి వరకు, వరివిల పెంటయ్య ఇంటి నుండి కెరెల్లి పాండు ఇంటి వరకు, వెల్చాల్ మల్కయ్య ఇంటి నుండి బోయిని అనసూయ ఇంటి వరకు సిసి రోడ్డు నిర్మాణం పనులు పూర్తి చేయనున్నామని వివరించారు. ఇవే కాకుండా గ్రామంలో ఏ వార్డులోనైనా సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాల్సిన ఆవశ్యకత ఉందో గుర్తించి సీసీ రోడ్ల నిర్మాణం చేపడతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మహమ్మదాన్ పల్లి పంచాయతీ కార్యదర్శి నితిన్ నాయక్ ఉపసర్పంచ్ నర్సింలు వార్డు మెంబర్లు జనబాయి సాయిలు కిష్టయ్య యాదమ్మ మల్లేశం లక్ష్మి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రవల్లి గ్రామంలో పంట నష్టం పరిశీలన

**వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**



వికారాబాద్ బ్యూరో 21 మార్చి ప్రజాపాలన : అకాల వడగండ్ల వానతో చేతికొచ్చిన పంటలన్నీ సర్వనాశనం అయ్యాయని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టించిన రైతు కష్టాన్ని వర్షదేవుడు నీరుగార్చాడని ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం వికారాబాద్ మండల పరిధిలోని ఎర్రవల్లి గ్రామంలో అకాల వడగండ్ల వానతో దెబ్బతిన్న పంటలను గ్రామ సర్పంచ్ మల్లమ్మ హనుమంతు ఉప సర్పంచ్ నజీమున్నీసాగఫార్ లతో కలిసి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నారెగూడెం కమాల్ రెడ్డి ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పంట నష్టం జరిగిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఏ రైతు కూడా దిగులు చెందకుండా అధైర్య పడకూడదు అని మనో నిబ్బరంతో ఉండాలని సూచించారు. పంట పొలాలను సందర్శించడానికి పొనాదుల నుండి కారు వెళ్లలేకపోవడంతో ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు మోటర్ సైకిళ్ళ పై వెళ్లి పంట పొలాలను పరిశీలించారు. అకాల వడగల్ల వానలతో రైతులు చాల నష్టపోయారని, ప్రభుత్వం నష్టపోయిన రైతులకు అండగా ఉండి ఆదుకుంటుందన్నారు. మండల బి ఆర్ ఎస్ ఉపాధ్యక్షుడు మాసుల గఫార్ మాట్లాడుతూ పి.వెంకట్ రెడ్డి 2.5 ఎకరాలలో క్యాలిఫ్లవర్ సాగు చేశాడన్నారు. పట్లోళ్ళ నర్సింహారెడ్డి 2.5 ఎకరాలు మొక్కజొన్న, స్వీట్ కార్న్ సాగుచేశాడని స్పష్టం చేశారు. రంగని బాలయ్య 6 ఎకరాలలో మామిడి తోట పూర్తిగా దెబ్బతిన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. శ్యామగడ్డ, అల్లం, తమాట, క్యాబేజీ, క్యాలీఫ్లవర్, చామంతి, స్వీట్ కార్న్, ఉల్లిగడ్డ పూర్తిగా నీట మునిగి నష్టపోయాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత వ్యవసాయ అధికారులు ప్రభుత్వం స్పందించి పంట నష్టపోయిన రైతులను ఆర్థికంగా ఆదుకొనాలని వేడుకున్నారు. గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రవీందర్, హన్మంతు, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు కామారెడ్డి గూడ సర్పంచ్ సామల పురుషోత్తం రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ మేక చంద్రశేఖర్ రెడ్డి, మండల రైతు బంధు అధ్యక్షుడు వెంకటయ్య మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ గయాజ్ తదితర బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు గ్రామస్తులు ఉన్నారు.

## బాలప్పేటలో అక్రమ కలప పట్టివేత..



తల్లాడ మార్చి 21 (ప్రజా పాలన న్యూస్): తల్లాడ మండల పరిధిలో బాలపేట పంచాయతీలు అక్రమంగా నిల్వ ఉంచిన 31 ఎగిసే దిమ్మెలను సోమవారం రాత్రి ఫారెస్ట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే.. వేరే ప్రాంతాల నుండి అక్రమంగా ఎగిసే దిమ్మెలను బాలపేట దళితవాడలో వరిగడ్డి వము దగ్గర నిల్వ ఉంచగా ఫారెస్ట్ అధికారులకు అందిన విశ్వసనీయ సమాచారం ప్రకారం తల్లాడ ఫారెస్ట్ రేంజర్ అరవింద్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాసరావు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు వెంకటేశ్వర్లు శ్రీనివాసరావు, లోకనాథం స్ట్రైకింగ్ ఫోర్సు సిబ్బంది అక్రమంగా నిల్వ ఉన్న కలప కనిపించడంతో స్వాధీనం చేసుకొని తల్లాడ ఫారెస్ట్ రేంజ్ కార్యాలయానికి తరలించారు. మంగళవారం సంఘటనా స్థలానికి ఖమ్మం జిల్లా డీఎఫ్ఓ సిద్ధార్థ విక్రమ్ సింగ్, ఎఫ్ డి ఓ మంజుల పట్టుకున్న ఎగిసే దిమ్మెలను కొలతలు వేసి నిర్ధారించారు. సుమారుగా రెండు లక్షల రూపాయల వరకు ఖరీదు ఉంటుందని అంచనాకొచ్చారు. అక్రమంగా కలప రవాణా చేసిన దుండగుల ఆచూకీ తెలిసిన వెంటనే చర్యలు చేపడతామని తెలిపారు. గత రెండు సంవత్సరాల నుండి ఫారెస్ట్ అధికారులు తల్లాడ మండలంలో ఇంత భారీ ఎత్తున అక్రమ కలప ఎక్కడ పట్టుకోలేదు. ఈ సంఘటన గురించి మండలంలో ప్రజలు చర్చించుకుంటున్నారు. తెలంగాణ ప్రభుత్వం అడవుల సంరక్షణ కోసం ఎంతో పకడ్బందీగా అధికారులను నియమించిన గాని ఇలా అక్రమంగా కలప రవాణా అవుతూనే ఉంది దీనికి అడ్డుకట్ట వేసే ది ఎవరు అని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

## ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు



బోనకల్, మార్చి 21 ప్రజాపాలన ప్రతినిధి:మాజీ శాసనమండలి సభ్యులు, బిజెపి తమిళనాడు రాష్ట్ర సహా ఇంచార్జ్, బిజెపి తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు, భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు పెద్దలు పొంగులేటి సుధాకర్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని శ్రీ షిరిడి సాయిబాబా, శ్రీ నవదుర్గా మాత మందిరంలో వారి ఆయురారోగ్యాలను, ప్రశాంతతను, వారి విజయాన్ని ఆకాంక్షిస్తూ వైరా నియోజకవర్గ నాయకులు, రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ బీపీ నాయక్ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతి నిలయంలో లోని మానసిక వికలాంగులైన బాలబాలికలకు పండ్లను, తిను పదార్థాలను అందజేశారు. శాంతి నిలయం నిర్వాహకురాలు ప్రముఖ సేవామూర్తి అల్ఫి సిస్టర్ తో మాట్లాడుతూ క్రిస్టియన్ మిషనరీస్ పట్ల నరేంద్ర మోడీ గారికి వివక్షత లేదని, ఎన్నో సేవా సంస్థలకు చేయూతనిస్తూ చేదోడు వాదోడుగా నిలుస్తున్నారని తెలియజేస్తూ ఉన్న కొన్ని అనుమానాలను, అపోహలకు నివృత్తి చేస్తూ శాంతి నిలయానికి కూడా బాసటగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వీరపనేని అప్పారావు, జంపాల రవి, తాళ్లూరి సురేష్, కాలసాని పరుశు రాం, మరీదు పరశురాముడు, యువకులు భూక్య రమేష్ నాయక్, భూక్య సైదులు, బాదావత్ సూర్య నాయక్, గుగులోత్ దుర్గ ప్రసాద్, గుగులోత్ ధనుష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో బిఆర్ఎస్ పార్టీ అత్యవసర సమావేశం



జన్నారం, మార్చి 21, ప్రజాపాలన: నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే అజ్మీర రేఖనాయక్ ఆదేశాల మేరకు జన్నారం మండలంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు అత్యవసర సమావేశం నిర్వహించారు. మంగళవారం మండల కేంద్రంలోని అటవీ శాఖ అతిథి గృహంలో అధిక సంఖ్యలో ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు గుర్రం రాజారాం రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెలంగాణకు రావలసిన నిధులు సక్రమంగా ఇవ్వడం లేదని ఆయన అన్నారు. కొత్తగా ఏర్పడిన తెలంగాణ అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలలో మొదటిగా నిలిచిందని, అనేక పథకాలను ప్రజల కొరకు చేకూర్చిందన్నారు. తెలంగాణ రాష్ట్రంపై సవతి తల్లి ప్రేమను కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని అనేక ఇబ్బందులకు, కేంద్ర ప్రభుత్వం గురిచేస్తుందన్నారు. దేశంలో టిఆర్ఎస్ పార్టీకి తిరుగు లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సులువ జనార్ధన్, పిఏసిఎస్ చైర్మన్ శీలం రమేష్, పొనకల్ సర్పంచ్ జక్కు భూమేష్, ఉపసర్పంచ్ బలసాని శ్రీనివాస్ గౌడ్, ఏఎంసి వైస్ చైర్మన్ గొట్ల రాజేష్ యాదవ్, ఎంపీపీ వైస్ చైర్మన్ సుతారి వినయ్ కుమార్, జన్నారం ఉపసర్పంచ్ జంగం రవి, జన్నారం ఎంపీటీసీ రీయాజుద్దీన్, జిల్లా నాయకులు భరత్ కుమార్, ముత్యం సతీష్, మండల కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ మంచిర్యాల పట్టణ కమిటీ ఎన్నిక



మంచిర్యాల టౌన్, మార్చి 21, ప్రజాపాలన: ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ మంచిర్యాల పట్టణ నూతన కమిటీని మంగళవారం మంచిర్యాల పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎన్నుకున్నారు. పార్టీలో నూతనంగా చేరిన వారికి జిల్లా అధ్యక్షులు న్యాయవాది,ముల్కల కనకయ్య, సీనియర్ న్యాయవాది సుంకర భుజంగరావులు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పట్టణ అధ్యక్షుని గా నేరెళ్ల అనుదీప్, ప్రధాన కార్యదర్శిగా ఉప్పరి సాగర్, సహాయ కార్యదర్శిగా శెట్టి పెల్లి చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడిగా ముల్కల వినీత్ లకు నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు కనకయ్య మాట్లాడుతూ రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా పోరాటాలు చేయాలని సూచించారు.

## బీజేపీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా..



తల్లాడ, మార్చి 21 (ప్రజాపాలన న్యూస్):గత నాలుగు రోజుల నుండి కురిసిన అకాల వర్షాల వల్ల మండలంలో పంటలు మొక్కజొన్న, మిరుప, మామిడి, పెసర నష్టపోయినటువంటి తల్లాడ మండలంలోని రైతులతో స్థానిక తహసీల్దారు వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించి అనంతరం నష్టపరిహారం కోరుతూ వినతి పత్రం ఇవ్వనైనది. భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా తల్లాడ మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు అధ్యక్షతన జరిగినటువంటి ఈ కార్యక్రమంలో నంబూరు రామలింగేశ్వర రావు పాల్గొని రైతులకు సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు నియోజకవర్గ కన్వీనర్ భాస్కర్, వీరంరాజు జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు జిల్లా ఐటీ కం సెల్ కన్వీనర్ నల్లమోతు నాని మండల ప్రధాన కార్యదర్శి గాదే కృష్ణారావు దళిత మోర్చా నాయకులు గొల్లమందల నరేష్ చిన్ని కృష్ణ వెంకట్ రైతులు మల్లేడి రామారావు మద్ది బోయిన పంపాద్రి దొడ్డ నరసింహారావు బొంతు శీను రాగం వీరభద్రం, రైతులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎల్.ఓ.సీ. అందజేసిన ఎమ్మెల్యే



మానకొండూరు మార్చి 21 ప్రజాపాలన రిపోర్టర్:మానకొండూర్ నియోజకవర్గంలోని ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ గ్రామానికి చెందిన తిప్పారపు శ్రీనివాస్ ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడగా మెరుగైన వైద్యం కోసం రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మెన్, మానకొండూర్ శాసనసభ్యుడు డా.రసమయి బాలకిషన్ రూ.2 లక్షల 50 ఎల్ఓసిని మంగళవారము తన క్యాంపు కార్యాలయంలో ఆయన శ్రీనివాస్ కుటుంబసభ్యులకు అందజేసారు. అనంతరం ఎల్ఓసిని అందుకున్న శ్రీనివాస్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, సీఎం కేసీఆర్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# జమలాపురం ఆలయంలో నేటి నుండి వసంత నవరాత్రి బ్రహ్మోత్సవాలు





ఎర్రుపాలెం, మార్చి 21 ప్రజా పాలన ప్రతినిధి ఎర్రుపాలెం మండలం జమలాపురం గ్రామంలో తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన స్వయంభు జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రీ శోభకృత్ నామ సంవత్సర వసంత నవరాత్రి బ్రహ్మోత్సవాలు ఈనెల 22 ఉగాది నుండి 31 తారీకు గురువారం శ్రీరామనవమి వరకు అంగరంగ వైభవంగా జరగనున్నాయని ఈవో కొత్తూరు జగన్మోహన్రావు ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస శర్మ తెలిపారు. సోమవారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈవో జగన్ మోహన్ రావు శ్రీనివాస శర్మ మాట్లాడుతూ 22 తారీకు సాయంత్రం నాలుగు గంటలకు కలిశ స్థాపన, అనంతరం మంగళ వాయిద్యములు వేదమంత్రోచరణలతో స్వామివారి కోనేటి నుండి తీర్థపు బిందె తెచ్చుటతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం అవుతాయని తెలిపారు. సాయంత్రం 6 గంటలకు స్థానిక ఎమ్మెల్యే బట్టి విక్రమార్క నందిని దంపతులచే వసంత నవరాత్రి బ్రహ్మోత్సవాల జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం ప్రారంభం కానున్నదని తెలిపారు. 23వ తేదీ ధ్వజారోహణం, 24వ తేదీ శ్రీవారి పాదములకు పంచామృత అభిషేకం, శ్రీ అలివేలు మంగ అమ్మవారికి సామూహిక కుంకుమార్చన, 25వ తేదీ వెంకటేశ్వర స్వామి వారిని అమ్మవార్లను పెండ్లి కుమారునిగా పెళ్లి కుమార్తెలుగా చేయుట, 26వ తేదీ పద్మావతి అమ్మవారి ఆలయంలో సామూహిక ప్రత్యేక కుంకుమార్చన పుష్ప అర్చన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. 27వ తేదీ ఉదయం నుండి ప్రత్యేక పూజలు ఎదుర్కోలు ఉత్సవములు, 28వ తేదీన లోక కళ్యాణార్థం శ్రీ అలివేలుమంగా పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవం మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు నిర్వహించనున్నట్లు ఈ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా శాఖ మాత్యులు పువ్వాడ అజయ్ కుమార్ దంపతులు, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల రాజు దంపతులు హాజరై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు మరియు ముత్యాల తలంబ్రాలు సమర్పిస్తారని తెలిపారు. సాయంత్రం నూతన వధూవరులైన స్వామివారిని అమ్మవార్లను ప్రత్యేక అలంకరణ చేసి దాతలు తుళ్లూరు కోటేశ్వరరావు నిర్మల దంపతుల ఆర్థిక సహకారంతో జమలాపురం పెద్ద చెరువు నందు అంగరంగ వైభవంగా తెప్పోత్సవం కార్యక్రమం నిర్వహించనట్లు తెలిపారు. 29వ తేదీ పుష్పయాగం అత్యంత వైభవంగా నిర్వహించబడుతుందని, 30వ తేదీ గురువారం లోక కళ్యాణార్ధం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దివ్య కళ్యాణం మధ్యాహ్నం 12 గంటలకు జరుగునని తెలిపారు. 31వ తేదీ ఈ ఉత్సవాల సందర్భంగా పూర్ణహుతి శ్రీవారి పుష్కరిణి నందు వైభవంగా చక్రస్నానంలతో ఉత్సవాల పరిసమాప్తి, ద్వాదశ పరిరక్షణలు ఘనంగా నిర్వహించను న్నట్లు ఈవో జగన్ మోహన్ రావు ప్రధాన అర్చకులు శ్రీనివాస్ శర్మ తెలియజేశారు. ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి గోశాల వద్ద గోపూజలు నిర్వహించినట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతిరోజు స్వామివారికి నిర్వహించే నిత్య కళ్యాణం ను రద్దు చేసినట్లు తెలిపారు. ప్రతిరోజు సాయంత్రం స్వామివారిని అమ్మవారిని వివిధ రకాల వాహనాలపై ఉంచి వాహన సేవలు నిర్వ హించనున్నట్లు తెలిపారు. ప్రతిరోజు ఆలయంలో సాయంత్రం సాంస్కృతి కార్యక్రమాలు జరగనున్నట్లు తెలిపారు. ప్రతిరోజు వచ్చిన భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమం, మంచినీటి సౌకర్యం, వైద్య సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తులు వేలాదిగా ఈ కార్యక్రమాలలో పాల్గొని స్వామివారి అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని కోరారు.

## అకాల వర్షాలకు నష్టపరిహారం ఇవ్వాలి



చేవెళ్ల :(ప్రజాపాలన) గత నాలుగు రోజుల్లో కురిసిన అకాల వర్షాలకు రాష్ట్రంలో దాదాపు 5 లక్షల ఎకరాల్లో దాన్యం మొక్కజొన్న వనువు కూరగాయలు తదితర పంటలు చాలా దెబ్బతినడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని వడగండ్ల వర్షాలతో చాలా నష్టం జరిగింది. కాబట్టి రైతులను తెలంగాణ ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని జరిగిన నష్టం పై కేంద్రానికి లేఖ రాసి పరిశీలనకు ప్రత్యేక టీంలను పంపించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరాలని సూచించారు. నష్టాన్ని అంచనా వేసి నష్టపోయిన రైతులకు ఎకరానికి 20000 చొప్పున పరిహారం చెల్లించాలని ఇల్లు దెబ్బతిన్న వారికి ఇల్లు కూలిపోయిన ఇతరత్రా నష్టం జరిగిన వారికి ఆర్థిక సహాయం అందించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందని తెలిపారు.

## నూతనకల్లులో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం



తల్లాడ, మార్చి 21 (ప్రజా పాలన న్యూస్): తల్లాడ మండలంలోని నూతనకల్లు గ్రామంలో గ్రామ సర్పంచ్ తూము శ్రీనివాసరావు అధ్యక్షతన మంగళవారం బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, రైతు సమన్వయ మండల అధ్యక్షులు దుగ్గిదేవర వెంకట్ లాల్, వైరా మార్కెట్ వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు, బి ఆర్ ఎస్ జోనల్ చైర్మన్ దిరిశాల దాసురావు, నాయకులు గరిడేపల్లి వెంకటేశ్వరరావు హాజరై మాట్లాడారు. గ్రామాభివృద్ధికి చేయవలసిన నిధులపై సమీక్షించారు. అదేవిధంగా గ్రామంలో పార్టీ బలోపేతానికి, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం సత్తుపల్లి నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ గా రెండోసారి ఎన్నికైన శెట్టిపల్లి లక్ష్మణరావును వారు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తూము శ్రీనివాసరావు, వైరా మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాయుడు శ్రీనివాసరావు, గ్రామ రైతు సమితి అధ్యక్షులు తమ్మినేని పాపారావు, నాయకులు శెట్టిపల్లి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి రూ1లక్ష వేయి ఆర్థిక సహాయం అందజేసిన బండారి లక్ష్మారెడ్డి



మేడిపల్లి, మార్చి21 (ప్రజాపాలన ప్రతినిధి): ఉప్పల్ నియోజకవర్గంలోని మల్లాపూర్ డివిజన్ సూర్య నగర్ రోడ్డు సుభాష్ నగర్లో యాదవ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న మల్లన్న స్వామి ఆలయానికి బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి రూ1 లక్ష వేయి రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, కొమురవెల్లి దేవస్థానం పాలమండలి మండలి డైరెక్టర్ ఎర్రగోల్ల మల్లేశ్ యాదవ్, డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్, బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి కటార్ల భాస్కర్, అల్లాడి కృష్ణ యాదవ్, బొడ్డు నర్సింగ్ యాదవ్, పల్లె కుమార్ యాదవ్, రాజ మల్లు యాదవ్, చిట్టి యాదవ్, శ్రీనువాస్ యాదవ్, శ్రీను యాదవ్, కల్వాల్ అంజి, యాది, రాజు ముదిరాజ్, సంతు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారం గ్రామంలో కొనసాగుతున్న హాథ్ సే హాథ్ జోడోయాత్ర



మధిర రూరల్ మార్చ్ 21 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో మంగళవారం నాడు బయ్యారం గ్రామంలో కొనసాగుతున్నహాథ్ సే హాథ్ జోడోయాత్ర లో భాగంగామల్లు భట్టి విక్రమార్కఆదేశాలతోమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ గ్రామ శాఖ అధ్యక్షుడు కమతం రమేష్ఆధ్వర్యంలో గ్రామంలో ప్రజలతో మమేకమై చేయి చేయి కలుపుతూ ప్రతి గడపను తట్టుతూ అడుగు ముందుకేస్తున్నారుఈ సందర్భంగా మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ మోసపూరితమైన హామీలు ఇచ్చి అధికారాన్ని దక్కించుకొని ప్రజల సంక్షేమాన్ని తుంగలో తొక్కారు అని దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తామని. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని , రైతు రుణమాఫీ చేస్తామని మోసం చేశారు, అలాగే నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా, ప్రభుత్వ అక్రమాలుతో నోటిఫికేషన్లు రద్దు చేస్తూ వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఇకపై మోసపోవద్దని కాంగ్రెస్ పార్టీ మీకు అండగా ఉంటుందని, ప్రతి సంక్షేమ పథకాన్ని కాంగ్రెస్ నిర్వర్తిస్తుందని తెలియజేస్తూ భవిష్యత్తులో రాబోయేది రైతురాజ్యమని, ప్రజల బతుకులు మారే రోజులు ఆసన్నమైందని ప్రజలతో చెప్పారు. ప్రతి గడప గడపకు తిరుగుతూ భవిష్యత్తులో కాంగ్రెస్ అధికారంలో వస్తుంది అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూరుతుందని తెలియజేశారు అదేవిధంగా ఇల్లు నిర్మాణానికి ఐదు లక్షలు గ్యాస్ ధర 500 వ్యవసాయ రుణమాఫీ రెండు లక్షల వరకు యువతకు ఉద్యోగులకు అన్ని రకాలుగా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని వారు తెలిపారుఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లిచిలక బత్తిని జయరాజులి బయ్యారం గ్రామ సర్పంచ్ లిగొర్రె ముచ్చు ప్రకాషమ్మలి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు లిఅద్దంకి రవికుమార్లి మండల బీసీ సెల్ అధ్యక్షుడు లిచిలువేరు బుచ్చిరామయ్యలి పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు లిబిట్రా ఉద్దండయ్య కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల కోసం ప్రగతి కోసం ఇంటింటికి తెలుగుదేశం



ఇబ్రహీంపట్నం మార్చి తేదీ 21 ప్రజాపాలన ప్రతినిధితెలుగుదేశం రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ పిలుపుమేరకు మంగళవారం రోజున ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో గల గోకుల్ నగర్ పోచమ్మ బస్తలలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ అధ్యక్షులు జక్క రాంరెడ్డి అధ్యక్షతన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధులగా నియోజకవర్గ ఇంచార్జ్ చింతకింది. చక్రపాణి , తెలుగు మహిళా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మంకు ఇందిర ,రాష్ట్ర కార్యదర్శి జిలమోని. రవీందర్ పాల్గొని ఆయన మాట్లాడుతూ టిడిపి కి పూర్వవైభవం రావడం కోసం ప్రతి కార్యకర్త, నాయకుడు సైనికులగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాల కరపత్రాన్ని ఇంటింటికి తిరిగి పంచడం జరిగింది. అదే సందర్భంలో తెలుగుదేశం పార్టీ సభ్యుత్వ నమోదు కార్యక్రమానికి విశేష స్పందన రావడం జరిగింది. ఈ కార్యక్రమం లో భువనగిరి పార్లమెంటు తెలుగు యువత అధ్యక్షుడు జక్కా. కర్ణాకర్ రెడ్డి , పెద్దంబర్ పేట్ మున్సిపాలిటీ అధ్యక్షుడు గోసిక. గిరీశం పి ఎ సి ఎస్ డైరెక్టర్ బొమ్మకంటి అశోక్, ఉప సర్పంచ్ నక్క. మహేందర్ యాదవ్, నాయకులు ఇటికల. రాజారెడ్డి, పి శేఖర్ రావు, కాసోజు వీరాచారి, సుబ్రహ్మణ్య చారి, ఇబ్రహీం, కసరమోని రాజేశ్ పి. దాసు గౌడ్ ఎం యాదయ్య, చిత్రం గాలయ్య ఎం నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

## వడగండ్ల వానకు దెబ్బ తిన్న పంటలకు నష్ట పరిహారం చెల్లించాలి



ఇబ్రహీంపట్నం మార్చి తేదీ 21 ప్రజాపాలన ప్రతినిధి :మంచాల మండలం వడగండ్ల వర్షాలకు వరి పంటలు కూర కాయల తోటలు దెబ్బ తిన్న రైతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షుడు నేనవత్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో మండలం కేంద్రంలోని రైతు వేదిక దగ్గరకు వెళ్లి మండల వ్యవసాయ అధికారి ఏవో జ్యోతిశ్రీ కి వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమనికి హాజరు అయిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఏడాది అకాల వర్షాలతో పంటలు నష్ట పోయి పంటలు చేతికి రాక పంటకు పెట్టిన పెట్టు బడి కూడా రాక పోవటంతో రైతులు అప్పుల పాలు అవుతూ రాష్ట్రంలో ఎదో ఒక చోట రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు తప్పు రైతులను ఆదుకోవడంలో మాత్రం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యింది అన్నారు అకాల వడగండ్ల వర్షాలకు దెబ్బ తిన్న పంటలను వ్యవసాయ అధికారులు నామ మాత్రంగా కొద్దీ మంది రైతుల పంటలు మాత్రమే సర్వే చేస్తారు తప్ప పూర్తి స్థాయిలో దెబ్బ తిన్న పంటలను సర్వే చేయరు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తరువాత పంట నష్ట పరిహారం చెల్లించటంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయ్యింది గత ప్రభుత్వల పాలనలో ప్రతి రైతు కు పంట నష్ట పోతే నష్ట పరిహారం అందేది అన్నారు ఇప్పట్టికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వడగండ్ల వర్షాలకు పంటలు దెబ్బ తిని నష్ట పోయిన ప్రతి రైతు పంటను అధికారులు పరిశీలించి నష్ట పరిహారం అంద చేయాలి అని డిమాండ్ చేస్తున్నాం అలాగే రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేసి కొత్త రుణాలు మంజూరు చేసి రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వని డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతుల పక్షాన పోరాటం చేస్తాం అని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలోమంచాల మండలం ఎస్టీ సెల్ మండలం అధ్యక్షుడుసపవట్. రామారావు నాయక్ ఇబ్రహీంపట్నం మండలంయువజన విభాగం నాయకుడు గోరెంకాల నందకుమార్ ముదిరాజ్ రైతులు. పర్వతాలు ఏఈఓ సాయిశ్రీ తదితరులు పాల్గొన్నారు ,

## జీఎస్టీ పై వ్యాపారుల్లో అవగాహన కల్పించేందుకు వచ్చాం: జిఎస్టి సెంట్రల్ అసిస్టెంట్ కమిషనర్



మధిర మార్చ్ 21 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం నాడు జీఎస్టీ పై వ్యాపారంలో అవగాహన కల్పించేందుకు వచ్చామని జిఎస్టి సెంట్రల్ అసిస్టెంట్ కమిషనర్ విలేకరులు అడిగిన ప్రశ్నకు జిఎస్టి సెంట్రల్ అసిస్టెంట్ కమిషనర్ రాజా రత్నాకర్ పేర్కొన్నారు ఈ సందర్భం గా జిఎస్టి సెంట్రల్ అసిస్టెంట్ కమిషనర్ మాట్లాడుతూవ్యాపారులకు జిఎస్టి చెల్లింపులు పై అవగాహన కల్పించేందుకే మధిరలో పలు దుకాణాలను తనిఖీలు చేపట్టినట్లు జిఎస్టి సెంట్రల్ అసిస్టెంట్ కమిషనర్ రాజా రత్నాకర్ తెలిపారు. వారు మధిర పార్వతి పరమేశ్వర లారీ ఆఫీసును ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ వ్యాపారులు తీసుకుని వస్తున్న సరుకు తప్పనిసరిగా బిల్లులు ఉండాలన్నారు దీనిపై నిరంతరం తనిఖీలు చేపడతామని ఆయన తెలిపారు. ఈ అధికారులు వచ్చారని తెలిసి కొంత మంది వ్యాపారులు దుకాణాలు మూసివేసారనే విషయాన్ని కర్లు జీఎస్టీ అధికారి దృష్టికి తీసుకొని వెళ్ళగా ఆ షాపులను మరోసారి తనిఖీలు చేస్తామన్నారు. ఆయన వెంట ఇన్స్పెక్టర్లు రణధీర్, వినాయక్, హేమంత్ ఉన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన బిఆర్ఎస్ నాయకులు





మధిర రూరల్ మార్చి 21 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో మంగళవారం నాడుజిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు సిఫార్సుతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మాటూరుపేట గ్రామంలో లబ్ధిదారులైన కొర్లగంటి తిరుపతమ్మకు 34 వేల రూపాయలు, పసుపులేటి వరలక్ష్మి 14 వేల రూపాయలు చెక్కులను బిఆర్ఎస్ నాయకులు పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో తోట రామారావు, గడ్డం కోటేశ్వరరావు, ముదిగొండ వెంకట నరసయ్య, మందడపు రమేష్, తోట విష్ణు, చెరుకుపల్లి పాపారావు, దురశాల వెంకటేశ్వరరావు, తాటికొండ కమలాకర్, దనిశెట్టి మురళి ఉన్నారు.

## అర్హులైన బిసి లకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి: తెలంగాణ బిసి జాగృతి డిమాండ్



మంచిర్యాల టౌన్, మార్చి 21, ప్రజాపాలన: అర్హులైన బిసి లకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని తెలంగాణ బి సి జాగృతి జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్ అన్నారు. డబుల్ బెడ్ రూం ల విషయంలో బిసి లకు జరిగిన అన్యాయం పై మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఎ ఒ సురేష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ఎంపిక ప్రక్రియలో బిసి లకు అన్యాయం జరిగిందని కూలీలుగా చేతివృత్తుల పనులు చేసుకొని కిరాయి ఇండ్లలో ఉంటున్న నిరుపేదలైన బి సి వారికి తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం రెండో విడత ఎంపిక ప్రక్రియలోనైనా బిసి లకు జనాభా ప్రాతిపదికన తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బి సి జాగృతి పట్టణ అధ్యక్షులు వైద్య భాస్కర్ యువజాగృతి అధ్యక్షులు మంచేర్ల సదానందం పట్టణ కోశాధికారి సల్ల విజయకుమార్ సీనియర్ నాయకులు పొట్టల మల్లేష్ పెద్దపల్లి సూరయ్య పరకాల మదునయ్య వైద్య రవి షేర్ల కనకరాజు దాయకి మనోజ్ గుర్రం కనకరాజు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఆసక్తిగా మారిన "ఆదిపురుష్" ప్రమోషన్స్..!




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా ఇప్పుడు నటిస్తున్న లేటెస్ట్ భారీ చిత్రాల్లో బాలీవుడ్ దర్శకుడు ఓంరౌత్ తెరకెక్కించిన మాసివ్ పీరియాడిక్ చిత్రం "ఆదిపురుష్" కూడా ఒకటి. మరి రామాయణ ఇతిహాస గాథ ఆధారంగా తెరకెక్కించిన ఈ చిత్రం ప్రభాస్ ఫ్యాన్స్ లో చాలా స్పెషల్ ప్రాజెక్ట్ గా నిలిచింది. కానీ టీజర్ తో ఆ అంచనాలు అన్నీ మేకర్స్ తలకిందులు చేయడంతో నెగిటివ్ ఫీడ్ బ్యాక్ వచ్చింది. దీనితో రిలీజ్ ని వాయిదా వేశారు.ఇక ఈ రిలీజ్ కి సమయం దగ్గర పడుతుండడంతో ప్రమోషన్స్ కోసం ఎలాంటి అప్డేట్ ఇప్పుడు మేకర్స్ నుంచి లేదు. దీనితో ఫ్యాన్స్ లో మరింత కంగారు నెలకొనగా ఈ రామ నవమి రోజు నుంచి అయితే చిత్ర యూనిట్ స్వింగ్ లో ప్రమోషన్స్ ని స్టార్ట్ చేయనున్నట్టుగా బజ్ వినిపిస్తుంది. మరి గతంలో ఏ రామ నవమికి కూడా చిత్ర యూనిట్ నుంచి ఎలాంటి భారీ అప్డేట్స్ లేవు. ఈసారి అయితే అదిరే ట్రీట్ తో స్టార్ట్ చేస్తారని టాక్ ఉంది. మరి దీని కోసం వేచి చూడాల్సిందే.

## మరోసారి బాహుబలి బిల్డప్

రాజమౌళి తెరకెక్కించిన బాహుబలి ప్రభావం సౌత్ ఇండస్ట్రీ మీద బలంగా ఉందని చెప్పాలి. ఈ మూవీ వేసిన దారిలో ప్రస్తుతం స్టార్ హీరోలు అందరూ కూడా పాన్ ఇండియా సినిమాలు చేస్తున్నారు. అలాగే హై బడ్జెట్ మూవీస్ చేయడానికి నిర్మాతలు ధైర్యం చేస్తున్నారు. యూనివర్శల్ హైవోల్టేజ్ కథలని చెప్పడానికి దర్శకులు రెడీ అవుతున్నారు. ఈ కారణంగా టాలీవుడ్ నుంచి ఎక్కువ పాన్ ఇండియా సినిమాలు ఈ ఏడాది రాబోతున్నాయి.అలాగే కోలీవుడ్ నుంచి కూడా ఇప్పటికే పొన్నియన్ సెల్వన్ మూవీ వచ్చింది. నెక్స్ట్ మొంత్ లో దాని సీక్వెల్ కూడా రాబోతుంది. ఇక స్టార్ హీరో సూర్య కూడా పీరియాడికల్ వార్ యాక్షన్ తో శివ దర్శకత్వంలో ఒక సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే.సూర్య 42వ సినిమాగా ఇది తెరకెక్కు తుంది. ఈ మూవీలో సూర్య యుద్ధవీ



రుడుగా కనిపిస్తాడు అని ఇప్పటికే క్లారిటీ ఇచ్చారు. అలాగే మూవీకి సంబంధించిన లుక్స్ కూడా బయటకి వచ్చాయి. అతని క్యారెక్టరైజేషన్ చూసుకుంటే మగధీరలో రామ్ చరణ్ తరహాలో ఉంది.ఇక కథ కూడా పునర్జన్మ నేపథ్యంలోనే ఉండబోతుంది అనే టాక్ అయితే వినిపిస్తుంది. సూర్య కెరియర్ లోనే హైయెస్ట్ బడ్జెట్ తో ఈ సినిమా తెరకేక్కుతూ ఉండటం విశేషం. ఇదిలా ఉంటే ఈ మూవీ గురించి నిర్మాత ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. కోలీవుడ్ ఇండస్ట్రీలో సూర్య 42వ సినిమా ఒక బాహుబలి ఒక కేజీఎఫ్ లాంటిది. కచ్చితంగా తమిళ్ ఇండస్ట్రీలో ఒక సెన్సేషన్ క్రియేట్ చేస్తుంది అని నిర్మాత జ్ఞాన్ వేల్ రాజా చెప్పడం విశేషం.అయితే ఈ సినిమా దర్శకుడు శివ ఇప్పటి వరకు చేసినవన్నీ రొటీన్ కమర్షియల్ చిత్రాలే కావడం విశేషం. ఇంతకుముందు అజిత్ తో వీరం వేదాళం అంటూ వరుసగా సినిమాలు చేసిన శివ రజనీకాంత్ తో అన్నాత్తై అనే సినిమా చేశాడు.అవి హిట్ అయిన కూడా గొప్పగా చెప్పుకునే కథలు అయితే ఏవీ కావు. కేవలం కమర్షియల్ జోనర్ లోనే వచ్చిన హీరోయిక్ కథలే కావడం విశేషం. మరి ఇలాంటి దర్శకుడితో సూర్య 42వ సినిమాలో గొప్ప కథని అయితే ఆశించలేం అని కోలీవుడ్ ప్రేక్షకులు సైతం అంటున్నారు. అలాంటిది కేజీఎఫ్ బాహుబలితో పోల్చగలిగే సినిమా వస్తుందా అనే ప్రశ్న తలెత్తుతుంది. మరి అది ఎంత వరకు సాధ్యం అవుతుందనేది చూడాలి.

## ఇంట్రెస్టింగ్..3డి లో విక్రమ్ భారీ చిత్రం.!



మన ఇండియన్ సినిమా దగ్గర నటన కోసం ఎంత దూరం అయినా వెళ్లగలిగే స్టార్ హీరోస్ లో కోలీవుడ్ నటుడు చియాన్ విక్రమ్ కూడా ఒకరు. మరి తన కెరీర్ లో ఎన్నో విలక్షణమైన పాత్రలు చేసిన విక్రమ్ ఇప్పుడు వెర్సటైల్ దర్శకుడు పా రంజిత్ తో "తంగలాన్" అనే భారీ పాన్ ఇండియా సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. మరి ఈ సినిమా పోస్టర్ లు టీజర్ లతో మంచి ఆసక్తి రేపగా ఇప్పుడు దీనిపై మరో ఇంట్రెస్టింగ్ అప్డేట్ ఇప్పుడు బయటకి వచ్చింది.ఈ భారీ సినిమాకి అయితే వరల్డ్ వైడ్ గా 3డి రిలీజ్ ఉ ఒటుందని కన్ఫర్మ్ అయ్యింది. మరి దీనిని అయితే నిర్మాత జ్ఞాన వేల్ రాజా కన్ఫర్మ్ చేసినట్టుగా తెలుస్తుంది. దీనితో ఈ భారీ సినిమా 3డి లో రిలీజ్ అవ్వడం కన్ఫర్మ్ అని చెప్పొచ్చు. ఇక షూటింగ్ శరవేగంగా కంప్లీట్ చేసుకుంటున్న ఈ సినిమాని నీలం ప్రొడక్షన్స్ వారు మరియు గ్రీన్ స్టూడియోస్ వారు సంయుక్తంగా నిర్మాణం వహిస్తున్నారు.

## అత్యాశకు పోతే.. కబ్జా కొట్టిన దెబ్బ!

కన్నడ సినీ పరిశ్రమ నుంచి వస్తున్న సినిమాలో భారతదేశ వ్యాప్తంగా ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్న నేపథ్యంలో అక్కడి దర్శక నిర్మాతలు కూడా ఎక్కువగా పాన్ ఇండియా లెవెల్ లో సినిమాలు చేయడానికి ఆసక్తి చూపిస్తున్నారు. ఇప్పటికే కన్నడ సినీ పరిశ్రమ నుంచి వచ్చిన కేజీఎఫ్ చార్లీ 777 కాంతార వంటి సినిమాలు ఇండియా వ్యాప్తంగానే కాదు ప్రపంచవ్యాప్తంగా కూడా సత్తా చాటాయి.ఈ నేపథ్యంలో ఇటీవలే కబ్జా అనే పాన్ ఇండియా మూవీ కూడా వచ్చింది. ఉపేంద్ర హీరోగా శివ రాజ్ కుమార్ కిచ్చా సుదీప్ ప్రధాన పాత్రలలో శ్రేయ హీరోయిన్ గా ఈ సినిమా రూపొందింది. బద్రు ఈ సినిమాకి డైరెక్టర్ గా వ్యవహరించారు.కేవలం కన్నడ భాషలోనే కాదు... తెలుగు తమిళ మలయాళ హిందీ భాషల్లో సైతం ఈ సినిమాని రూపొందించి విడుదల చేశారు. అయితే ఈ సినిమా విడుదలైన మొదటి ఆట నుంచి డిజాస్టర్ టాక్ తెచ్చుకుంది.కేజీఎఫ్ సినిమా స్టోరీని పోలినట్టు ఉండడంతో ఈ సినిమా మీద దారుణమైన రీతిలో కన్నడ అభిమానులు మాత్రమే కాదు... ఇతర భాషల కేజీఎఫ్ అభిమానులు కూడా విరుచుకు పడుతున్నారు. అయితే ఈ సినిమా కలెక్షన్స్ విషయంలో సినిమా యూనిట్ బాగా ఎక్కువగా ప్రమోషన్స్ చేస్తోంది.ఏకంగా ఈ సినిమా రెండు రోజులు వ్యవధిలోనే 100 కోట్ల కలెక్షన్లు సాధించిందంటూ ప్రకటన చేయడం ఆసక్తికరంగా మారింది. ఈ సినిమా వసూళ్ల విషయంలో దారుణంగా వెనకబడి ఉన్న ఎందుకు ఇంత భారీ ఎత్తున కలెక్షన్లు సాధించామని చెప్పుకుంటుందో



అర్థం కాని పరిస్థితి నెలకొంది.దాదాపు అన్ని భాషలకు కలిపి కర్ణాటకలో 20 కోట్ల 28 లక్షల గ్రాస్ వసూలు చేస్తే... 100 కోట్లు దాటిందనే ప్రచారాలు జరుపుకుంటున్నారు. అది కూడా రెండు రోజుల్లోనే సినిమా బడ్జెట్ 120 కోట్లని చెబుతున్న నేపథ్యంలో ఈ లెక్కన కన్నడ సినీ పరిశ్రమలోని ఇది భారీ డిజాస్టర్ గా నిలిచే అవకాశం ఉంది. కన్నడ సినిమా స్థాయిని పెంచుతున్న సినిమాలు పెద్ద ఎత్తున వస్తున్న సమయంలో ఇలాంటి సినిమాలు అత్యాశకు పోయే వారికి ఒక చెంపపెట్టు అనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి.

## ఏజెంట్.. బడ్జెట్ పెరిగినా బజ్ లేదు



అఖిల్ అక్కినేని తాజాగా హీరోగా నటిస్తున్న చిత్రం ఏజెంట్ గురించి అందరికీ తెలిసిందే. సురేందర్ రెడ్డి డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ చిత్రం ఎప్పుడో విడుదల కావాల్సి ఉన్నా పలు కారణాల వల్ల వాయిదా పడుతూ వస్తోంది. ఈ సమ్మర్ కు అయినా తీసుకు వస్తారా లేదా అనే సందేహం నెలకొంది.అయితే ఈ చిత్రం షూటింగ్ మొత్తం పూర్తయిందని కేవలం ప్యాచ్ వర్క్ మాత్రమే మిగిలిందని మూవీ టీం చెబుతోంది. అయితే ఈ క్రమంలోనే ఏజెంట్ సినిమాకు ఉన్న సమస్యల గురించి పలు ఆసక్తికర విషయాలు వెలుగులోకి వస్తున్నాయి.డైరెక్టర్ సురేందర్ రెడ్డికి ప్రొడ్యూసర్ అనిల్ సుంకరకు మధ్య విబేధాలు తలెత్తినట్లు తెలస్తోంది. అయితే ముందుగా అనుకున్న బడ్జెట్ 40 కోట్ల రూపాయలు కాగా దర్శకుడు 70 కోట్ల రూపాయల డబ్బులను ఖర్చు చశాడట.దీంతో అనిల్ సుంకర తీవ్ర ఆగ్రహానికి గురైనట్లు సమాచారం. ఈ క్రమంలోనే వీరిద్దరి మధ్య చిన్న చిన్న వాగ్వాదాలు జరిగినట్లు అంతా భావిస్తున్నారు. బడ్జెట్ సమస్యలతో ఈ చిత్రం వాయిదా పడుతూ వస్తోందని అంతా అనుకుంటున్నారు.ఏజెంట్ చిత్రంలో ఏర్పడ్డ సమస్యల కారణంగా... కొన్ని నెలల పాటు చిత్రీకరణను నిలిపివేశారు. ఎట్టకేలకు మళ్లీ ప్రారంభించారు. రిలీజ్ డేట్ దగ్గర పడుతున్నప్పటికీ సినిమా నిర్మాణం ఇంకా పూర్తి కాలేదు. ముందుగా అనుకున్న దాని ప్రకారం అయితే ఏజెంట్ సినిమాను ఏప్రిల్ 28వ తేదీన విడుదల కావాల్సి ఉంది. కానీ ఈ చిత్రానికి సంబంధించి ఎలాంటి ప్రమోషన్లు సందడి చేయట్లేదు చిత్రబృందం. ఈ క్రమంలోనే అక్కినేని అఖిల్ ఫ్యాన్స్.. అనిల్ సుంకరపై ఫైర్ అవుతున్నారు. సినిమాను సరైన రీతిలో ప్రమోషన్లు చేయాలని... విడుదలను పక్కాగా ప్లాన్ చేయాలని ఒత్తిడి తెస్తున్నారు. "ఏజెంట్" ప్రారంభ బడ్జెట్ రూ. 40 కోట్లు కాగా... అది ఇప్పుడు రూ. 70 కోట్లకు పెరిగిందట. సురేందర్ రెడ్డి కో-ప్రొడ్యూసర్ కూడా పెట్టుబడిని రికవరీ చేస్తారనే నమ్మకంతో ఉన్నట్లు తెలుస్తోంది. మరి చూడాలి సినిమా ఎప్పుడు విడుదల అవుతుంది ఏ రేంజ్ లో ఆకట్టుకుంటుందో. ఏది ఏమైనా అసలే హిట్టు చిత్రాలు లేక వెలవెలబోతున్న అఖిల్ చిత్రానికే ఇలాంటి సమస్యలు రావడం నిజంగా అక్కినేని ఫ్యాన్స్ కు చేదువార్తే. మరి చూడాలి ఏం జరగనుందో.

## ఈ సినిమా పైనే మెగా ఫ్యాన్స్ ఆసక్తి !



విజువల్ దర్శకుడు శంకర్ మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కాంబినేషన్ లో రాబోతున్న పాన్ ఇండియా సినిమా షూటింగ్ మళ్లీ ఎప్పుడు స్టార్ట్ అవుతుంది అంటూ మెగా ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. చరణ్ నటించిన 'నాటు నాటు' పాటకు ఆస్కార్ రావడంతో.. చరణ్ స్థాయి బాగా పెరిగింది. పైగా ఆర్ఆర్ఆర్ తర్వాత చరణ్ చేస్తోన్న సినిమా కూడా ఇదే. అందుకే, ఇప్పుడు అందరి చూపు చరణ్ పైనే పడింది. పైగా ఈ సినిమాలో రామ్ చరణ్ తన కెరీర్ లోనే బెస్ట్ లుక్ లో కనిపించబోతున్నాడు. వెరీ స్టైలిష్ లుక్ లో విభిన్న శైలితో చరణ్, ఈ సినిమాలోనే ప్రధాన హైలైట్ గా నిలుస్తాడట.అలాగే, ఈ సినిమాలో చరణ్ ద్విపాత్రాభినయం చేస్తున్నాడు. వీటిలో ఒక పాత్రలో గ్రామీణ యువకుడిగా, మరో పాత్రలో సూపర్ స్టైలిష్ గా కనిపిస్తాడట. చరణ్ లుక్ కోసం బాలీవుడ్ ప్రముఖ హెయిర్ స్టైలిస్ట్ అలీమ్ హకీమ్ పనిచేస్తున్నాడు. మొత్తానికి భారీ బడ్జెట్ తో తెరకెక్కుతున్న ఈ భారీ సినిమాలో బరువైన ఎమోషన్స్ తో పాటు గ్రాండ్ విజువల్స్ కూడా ఉండబోతున్నాయి. దర్శకుడు శంకర్ కూడా ఈ సినిమా పై భారీ హోప్స్ పెట్టుకున్నాడు.




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989